Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 159 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 29 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి

**అమరావతి, (రాజధాని వార్తలు):** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.




**అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం..**

'ఈరోజు ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. తీవ్ర బాధకు గురి చేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.

**అజిత్ పవార్ మృతిపై కేబినెట్ సంతాపం..**

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్‌తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ అధ్యక్షుడు, ఎన్‌డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజా సేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో అజిత్ పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.


## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ..కీలక అంశాలపై చర్చ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు పవన్. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. కాగా.. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్ర మంత్రులతో భేటీ అవనున్నారు. ఈరోజు సాయంత్రం 5 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

## అమానుష ఘటన.. కన్నబిడ్డనే అమ్ముకున్న కసాయి తండ్రి

**తూర్పు గోదావరి జిల్లా, (రాజధాని వార్తలు):** గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో అమానుష ఘటన వెలుగు చూసింది. వ్యసనాలకు బానిసైన ఓ తండ్రి డబ్బుల కోసం తన ఆరు నెలల పసిబిడ్డను అమ్మేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చిట్యాల గ్రామానికి చెందిన జొన్నకూటి వీరయ్య అనే వ్యక్తి మద్యానికి, ఇతర వ్యసనాలకు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. అప్పుల భారాన్ని తట్టుకోలేక కన్నబిడ్డనే విక్రయించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో దేవరపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి మధ్యవర్తిత్వంతో తన ఆరు నెలల పసిబిడ్డను రూ.10 లక్షలకు అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. పసిబిడ్డను విక్రయించిన తండ్రిని, అలాగే శిశువును కొనుగోలు



చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని కోర్టుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా కొంత మంది ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. మిగిలిన నిందితులను అరెస్టు చేసిన తర్వాతే పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

## ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం..35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్–1 ఉద్యో గం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు.

## అజిత్ పవార్ విమాన ప్రమాదంపై స్పందించిన కేంద్ర మంత్రి

**ఇంటర్నెట్ డెస్క్:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. ప్రాథమిక వివరాలను వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబులిటీ తగ్గినట్లు తేలిందని మంత్రి తెలిపారు. ల్యాండింగ్ సమయంలో రన్‌వే స్పష్టంగా కనిపిస్తుందా లేదా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు పైలట్లను ప్రశ్నించారని, రన్‌వే కనిపించడం లేదని వారు సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా విమానం కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో మళ్లీ రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ ప్రశ్నించగా, పైలట్లు సానుకూలంగా సమాధానం ఇచ్చారని, దాంతో ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వగా, ఆ క్షణాల్లోనే విమానం ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో లోతైన విచారణ చేపడతా మని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వాస్తవాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఇప్పటికే డీజీసీఏతో పాటు



ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకి చెందిన ప్రత్యేక బృందాలు పుణెకు చేరుకుని దర్యాప్తు ప్రారంభిం చినట్లు వెల్లడించారు. ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు కూడా స్పందించాయి. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను స్పష్టంగా గుర్తిం చడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపాయి. అయితే అత్యవసర పరిస్థితిని సూచించే మేడే కాల్స్ పైలట్ల నుంచి అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని, దర్యాప్తు పూర్తయ్యాకే ప్రమాదానికి గల అసలు కారణాలు తేలుతాయని అధికారులు చెబుతున్నారు.

## మహాపాపం చేసి బుకాయించుకుంటూరా.. జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్



**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాపాపం చేసి కూడా బుకాయించుకోవటం జగన్‌కే చెల్లిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో లోకేశ్ అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావించారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేది కను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్‌పై ఫైర్ అయ్యారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. వందలకోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి భాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడదామని మంత్రులతో జరిగిన సమావేశంలో నారా లోకేశ్ సూచించారు. కాగా.. తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఇటీవల తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ చార్జ్‌షీ ట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు కూడా ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించారని సిట్ దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే.

## అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు : కేసీఆర్

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతి వద్ద జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ప్రముఖ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కేటీఆర్ తదితరులు పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన పవార్ మరణం ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అన్నారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారామె. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి దుఃఖాన్ని తట్టుకునే శక్తి




ఇవ్వాలని మంత్రి సీతక్క భగవంతుణ్ని ప్రార్థించారు. అజిత్ పవార్ చనిపోవడం పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అజిత్ పవార్ అని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు. అజిత్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలియజేశారు. అజిత్ పవార్ మరణ వార్త విని షాక్‌కు గురైనట్లు తెలిపారు. అజిత్ పవార్ మృతి ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** తే.28-01-2026 దీ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1377వ (40వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. 1. పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి & మత్స్యకార శాఖ: చిత్తూరు జిల్లా, పలమనేరులోని లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన 33 ఎకరాల భూమిని శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, పలమనేరుకు బదిలీ చేయడానికి అనుమతి ఇచ్చింది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పరిహార మొత్తం చెల్లించి, నిర్ణయించిన ప్రక్రియ ప్రకారం భూమి స్వాధీనం చేసుకొని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీని స్థాపించడానికి అనుమతి ఇచ్చింది. చిత్తూరు జిల్లా పలమనేరులో వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం వల్ల ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ సరిపోవడం లేదు. అందుకే శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీకి చెందిన 33 ఎకరాల భూమిని మార్కెట్ కమిటీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం ఒప్పుకుంది. దీనికి సంబంధించి మార్కెట్ కమిటీ ఇప్పటికే రూ. 1.45 కోట్లకు పైగా పరిహారం చెల్లించింది. ఈ కొత్త యార్డ్ రావడం వల్ల రైతులకు అమ్మకాలు చేసుకోవడానికి స్థలం దొరుకుతుంది, ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయి. పలమనేరు పట్టణ పరిధిలో ఉన్న ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీని (లావీజ) రైతు బజార్ సొసైటీకి అప్పగించి, వాణిజ్య సౌకర్యాలతో కూడిన ఆధునిక రైతు బజార్‌గా అభివృద్ధి చేయాలని ఆదేశించింది.

2. ఆరోగ్యం, వైద్యం & కుటుంబ సంక్షేమ శాఖ:
పిడుగురాళ్లలోని వైద్య కళాశాలకు బోధనా ఆసుపత్రిగా ఉపయోగించుకునే విధంగా, పిడుగురాళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రస్తుత 330 పడకల ఆసుపత్రి నుండి 420 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ విభాగం జారీ చేసిన G.O.Ms.No.4 ఉత్తర్వులను మంత్రి మండలి ఆమోదించింది. అదేవిధంగా, పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 237 పోస్టులను మంజూరు చేసిన అనుమతిని పరిగణనలోకి తీసుకొని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల మరియు ఆదోని వైద్య కళాశాలలు పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్ మోడ్‌లో ప్రతిపాదించబడినందున, ఆ కళాశాలలకు మంజూరు చేసిన పోస్టులను తిరిగి కేటాయించేందుకు నిర్ణయించింది. అంతేకాక, G.O.Ms.No. 6, HM&FW విభాగం, తేదీ 08.01.2026 ప్రకారం, పిడుగురాళ్ల ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి 600 పోస్టులను మంజూరు చేయడం జరిగింది. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల మరియు ఆదోనిలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులకు మంజూరు చేసిన పోస్టులను తిరిగి కేటాయించడం ద్వారా ఈ చర్య అమలు చేయబడుతుంది.

3. యువజన, పర్యాటక & సాంస్కృతిక శాఖ :
ఏపి శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ & కల్చరల్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారికి కింది అంశాలపై నిర్ణయాలు తీసుకునే అధికారం కల్పించింది: (1) శిల్పారామం, తిరుపతిలో కన్వెన్షన్ సెంటర్ విత్ గెస్ట్ రూమ్స్ & స్పా మరియు విశాఖపట్నంలో బొటీక్ హోటల్ & కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం M/s గార్డెన్ సిటీ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కన్సార్టియంకు జారీ చేసిన లెటర్స్ ఆఫ్ ఇంటెంట్‌ను రద్దు చేయడానికి. ఏపి శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ & కల్చరల్ సొసైటీతో కాన్సెషన్ అగ్రిమెంట్ మరియు లీజ్ డీడ్ అమలు చేసే షరతును పూర్తిగా మరియు షరతులు లేకుండా నెరవేర్చడంలో విఫలమవడం దృష్ట్యా, LoI జారీ చేసిన తేదీ నుండి ముప్పై (30) రోజుల్లోపు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. (2) M/s గార్డెన్ సిటీ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ చెల్లించిన బిడ్ సెక్యూరిటీ మరియు ఇతర చెల్లింపులను RFP షరతుల దృష్ట్యా జప్తు చేయడానికి. (3) భూముల కోసం కొత్తగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను ఆహ్వానించి, ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులందరికీ ప్రస్తుత మార్కెట్ సామర్థ్యాన్ని ప్రతిబింబించే ప్రతిపాదనలను సమర్పించే అవకాశం కల్పించడానికి ఏపి శిల్పారామం సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారికి అధికారం కల్పించింది.

4. యువజన, పర్యాటక & సాంస్కృతిక శాఖ :
అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని చాటిన అగ్రశ్రేణి అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతిని ప్రభుత్వం ఘనంగా గౌరవించాలని నిర్ణయించింది. ఒలింపిక్స్?లో పాల్గొనడమే కాకుండా, 2023 మరియు 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లలో వరుసగా బంగారు పతకాలు సాధించడం, ఆసియా క్రీడల్లో రజత పతకాన్ని గెలుచుకోవడం వంటి ఆమె అసమానమైన విజయాలను క్యాబినెట్ ప్రత్యేకంగా అభినందించింది. ఇప్పటికే ప్రభుత్వం ఆమెకు వివిధ పతకాల సాధన కోసం దాదాపు రూ. 85 లక్షల నగదు ప్రోత్సాహకాలతో పాటు, విదేశీ శిక్షణ, ఆహారం మరియు ఇతర అవసరాల కోసం సుమారు రూ. 43 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఆమె సాధించిన ఈ అసాధారణ విజయాలకు గుర్తింపుగా, విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వీటితో పాటు, ఆమె తన డిగ్రీ పూర్తి చేసిన తర్వాత అర్హతను బట్టి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదాలో (డిప్యూటీ కలెక్టర్ కాకుండా ఇతర పోస్టులు) ఉద్యోగం ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్రీడాకారుల కృషిని గౌరవించడం ద్వారా రాష్ట్రంలోని ఇతర క్రీడాకారులకు భరోసా కల్పించడం మరియు యువతను క్రీడల వైపు ఆకర్షించడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం

5. యువజన, పర్యాటక & సాంస్కృతిక శాఖ :
శిల్పారామం, గుంటూరులో కల్చరల్ సెంటర్ & ఎంటర్‌టైన్మెంట్ జోన్‌ను అభివృద్ధి చేయడానికి ఎక్స్‌పర్ట్ కమిటీ సిఫార్సు చేసిన విధంగా 1.47 ఎకరాల భూమిని CEO, AP శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్ & కల్చరల్ సొసైటీ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. విజయవంతమైన బిడ్డర్ M/s రఘురామ్ హ్యూమ్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్



లేదా లెటర్ ఆఫ్ అవార్డ్ జారీ చేయడానికి CEOకి అధికారం కల్పించింది. ఈ సంస్థ సుమారు రూ. 25 కోట్లు పెట్టుబడి పెట్టి 1000 మంది పట్టే హాల్, పిల్లల ఆటస్థలం వంటివి నిర్మిస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఖర్చు లేకుండా కొత్త సౌకర్యాలు వస్తాయి.

పురపాలక & పట్టణాభివృద్ధి.....

6. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
జి.ఓ.ఆర్.టీ.నం.17, పురపాలనా & పట్టణాభివృద్ధి శాఖ, తేదీ 08.01.2026 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులను ఆమోదించింది. PMAY (U) - 1.0 కింద రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ యూనిట్లు మరియు మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఎఖణజూ నుండి రూ.4,451 కోట్ల టర్మ్ లోన్ పొందేందుకు APTIDCO కు ప్రభుత్వ హామీ కల్పించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న 2.61 లక్షల ఇళ్లను జూన్ 2026 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. పిఎంఏవై-1.0 క్రింద ఇళ్లు / స్థలాలు కావాలని దాదాపు 10 లక్షల మంది ధరఖాస్తుచేస్తుకున్నారు, అవి పరిశీలనలో ఉన్నాయి. వీటిలో దాదాపు 7.50 లక్షల వరకూ అర్హులు ఉండవచ్చు. దాదాపు 2.50 లక్షల మందికి ఇళ్లు స్థలాలు లేవని సర్వేలో తెలిసింది. పిఎంఏవై-1.0 లో ఉన్నగృహాలను అన్నింటినీ అక్టోబరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. తదుపరి 7.50 లక్షల గహాలను కూడా చేపట్టడం జరుగుతుంది. 2029 కల్లా రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు అందరికీ శాశ్వత గృహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం.

7. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ: అమరావతిలో రహదారి అడ్డంకులు ఉన్న ప్లాట్లను (కేటగిరీ A మరియు B - అభ్యంతరకరమైన ప్లాట్లు) రద్దు చేయడానికి ఆమోదం తెలిపింది. అథారిటీ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడానికి ూూాజ=ణూ కమిషనర్‌కు అవసరమైన చర్యలు తీసుకునే అధికారం కల్పించింది. కేటగిరి A (పశ్చిమ-నైరుతి & దక్షిణ-నైరుతి దిశల నుండి రోడ్డు హిట్‌లు కలిగిన కమర్షియల్ ప్లాట్లు) మరియు కేటగిరి B (చిన్న రోడ్డు నుండి పెద్ద రోడ్డు వెడల్పు వరకు రోడ్డు హిట్‌లు కలిగిన ప్లాట్లు, అలాగే అటువంటి రోడ్డు హిట్‌లకు సమాన రోడ్డు వెడల్పులు కలిగిన ప్లాట్లు, అభ్యంతరకరమైన వర్గంలోకి వచ్చే ప్లాట్లు) ను అభ్యంతరకరమైన రోడ్-హిట్ ప్లాట్లుగా పరిగణించి, కమిషనర్, APCRDA కు అటువంటి ప్లాట్లను రద్దు చేసి, లాటరీ ద్వారా ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించే అధికారం ఇచ్చింది. కేటాదారుల నుండి వచ్చిన ప్రాతినిధ్యాల ఆధారంగా, ప్లాట్లు మూడవ పక్షానికి బదిలీ చేయబడలేదు అనే షరతుకు లోబడి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. రద్దు మరియు ప్రత్యామ్నాయ కేటాయింపు తర్వాత, ఖాళీ అయిన ప్లాట్లను తగినట్లుగా భావించిన ఇతర ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న 2.61 లక్షల ఇళ్లను జూన్ 2026 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు ఇచ్చిన ప్లాట్లలో వాస్తు పరంగా కొన్ని ఇబ్బందులు (రోడ్డు హిట్స్) ఉన్నాయని గుర్తించారు. ఇలాంటి అభ్యంతరాలు ఉన్న 112 ప్లాట్లను రద్దు చేసి, వారికి లాటరీ ద్వారా వేరే ప్లాట్లు ఇవ్వనున్నారు. అయితే ఈ సదుపాయం కేవలం ఇంకా ఎవరికీ అమ్మని (మ్యుటేషన్ అవ్వని) ప్లాట్లకు మాత్రమే వర్తిస్తుంది. 8. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
తల్లిదండ్రులిద్దరూ మరణించిన కుటుంబాల మైనర్ పిల్లలకు ల్యాండ్‌లెస్ పూర్ పెన్షన్‌ను బదిలీ చేయడానికి కమిషనర్, APCRDAకు అధికారం కల్పించింది. గతంలో మైనర్లకు పెన్షన్ ఇచ్చే వీలుండేది కాదు, కానీ ఇప్పుడు ఆధార్ ఆధారిత చెల్లింపుల ద్వారా వారి సంరక్షకుల పర్యవేక్షణలో ఈ సాయం అందుతుంది.

9.పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ: 29 ప్రదేశాలలో భౌతిక మౌలిక సదుపాయాల పనులను రద్దు చేసి మళ్లీ టెండర్ ఇవ్వడానికి మరియు PMAY (U) - 1.0 కింద బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.226.36 కోట్ల (SoR 2025-26) సవరించిన అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్‌కు ఆమోదం తెలిపింది.

రెవెన్యూ శాఖ......

10. రెవెన్యూ (దేవాదాయ) శాఖ:
తిరుమల తిరుపతి దేవస్థానాల వైద్య విభాగంలో లాబ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్ & ఫిజియోథెరపిస్ట్‌లో ఒక్కొక్క పోస్ట్‌ను అప్‌గ్రేడ్ చేసి సీనియర్ లాబ్ టెక్నీషియన్, చీఫ్ రేడియోగ్రాఫర్ మరియు చీఫ్ ఫిజియోథెరపిస్ట్ పోస్ట్‌లను సృష్టించడానికి అనుమతి ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు పెరగడం వల్ల వాటిని పర్యవేక్షించేందుకు సీనియర్ పోస్టులు అవసరమయ్యాయి. దీనివల్ల చాలా ఏళ్లుగా ఒకే హోదాలో ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు లభిస్తాయి, వైద్య సేవలు కూడా మెరుగుపడతాయి.

11. రెవెన్యూ (దేవదాయ) శాఖ:
శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం చట్టం, 29 of 2006లోని సెక్షన్ 37 (1) మరియు సెక్షన్ 38 (2)ను సవరించి, పేర్కొన్న సెక్షన్ల నుండి "లెప్రసీ" అనే పదాన్ని తొలగించడానికి ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండేందుకు ఈ మార్పు చేశారు.

12. రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ:
షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు సహకారం ఇవ్వడానికి అదనపు వనరులను సమీకరించడానికి సంబంధించిన ఉత్తర్వులను ఆమోదించింది. ప్రభుత్వ మెమో నం. REV01- CPE0MISC/ 511/ 2025-Excise, dt:20.11.2025, 28.11.2025 మరియు 23.12.2025, బాండ్ జారీకి సంబంధించిన ఖర్చుకు సంబంధించిన అంశాలను ఆమోదించింది. జి.ఓ. ఎంస్. నం. 345, రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ, తేదీ 22-07-2023లో మంజూరు చేసిన అనుమతిని పునరుద్ధరించడం ద్వారా APSBCL యొక్క రుణ తీసుకునే పరిమితులను అదనంగా రూ.11,850 కోట్లు పెంచి, SEBI నిబంధనలకు అనుగుణంగా రూ.11,850 కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. జి.ఓ. ఎంస్. నం. 345, తేదీ 22-07-2023లో పేర్కొన్న అనెక్చర్‌లోని నిబంధనలు మరియు షరతులకు లోబడి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. (ఎ) ప్రతిపాదిత రూ. 11,850 కోట్ల రుణం తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇష్యూఆర్ (జారీదారు-APSBCL) మరియు డిబెంచర్ ట్రస్టీ, M/s. బీకన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య అమలు చేయబడే త్రిపక్ష ఒప్పందం ద్వారా ప్రభుత్వ హామీను విస్తరించడానికి ఆమోదం తెలిపింది.

13. రెవెన్యూ శాఖ:
తిరుమల తిరుపతి దేవస్థానాల జగన్నాధపురం H/o I.S. రాఘవపురం (V) ద్వారక తిరుమల మండలంలోని ూఎ.చీశీ. 425/194లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని Smt. కోచర్లకోట లలితమ్మ, W/o వెంకట కామ రాజుకు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. "శ్రీ షిరిడీ సాయి బాబా వారి టెంపుల్" అభివృద్ధి కోసం మార్కెట్ విలువ రూ.30,00,000/- ఎకరాకు (అంటే రూ.60,00,000/-) చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. UDA నుండి DPR & చీూజ సమర్పణకు లోబడి ఈ భూమి కేటాయింపు జరుగుతుంది. ఈ భూమి ప్రస్తుతం 'కొండ పోరంబోకు'గా ఉంది, అక్కడ ఇప్పటికే ఆలయ నిర్మాణం చేసి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిని క్రమబద్ధీకరించాలని కోరుతూ వచ్చిన విజ్ఞప్తి మేరకు, ప్రభుత్వం ఎకరాకు రూ. 30 లక్షల ధరను నిర్ణయించింది. ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 14, 16, 27, 28, 29. కృష్ణాపట్నం పోర్ట్ - అటవీ భూముల బదిలీ......కృష్ణాపట్నం పోర్ట్ దక్షిణ భాగంలో కంటైనర్ కాంప్లెక్స్ మరియు రైలు-రోడ్డు కనెక్టివిటీ కోసం కొన్ని ద్వీపాలు అవసరమయ్యాయి. అటవీ భూమిని వాడుకున్నందుకు బదులుగా, జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న 'గాయాలు' లేదా 'కొండ పోరంబోకు' భూములను అటవీ శాఖకు అప్పగించారు. దీనిపై గ్రామ సభల్లో అభ్యంతరాలు రాకుండా తహసీల్దార్లు చర్యలు తీసుకున్నారు.

14. రెవెన్యూ శాఖ:
SPSR నెల్లూరు జిల్లా, రాపూరు మండలంలోని పంగిలిలో LPM నం.1532 (పాత Sy.No.1)లో 216 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. ముత్తుకూరు మండలంలోని ఎపూర్ =ఖీ లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి, జి.ఓ.ఎంస్. నం.571, రెవెన్యూ శాఖ, తేదీ 14.09.2012 & ఇతర సాధారణ షరతుల ప్రకారం ఉచితంగా కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

16. రెవెన్యూ శాఖ:
SPSR నెల్లూరు జిల్లా వరికుంటపాడు (V) & (M) Sy. No.323లో 230 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్ RF లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి, జి.ఓ.ఎంస్. నం.571, రెవెన్యూ శాఖ, తేదీ 14.09.2012 & ఇతర సాధారణ షరతుల ప్రకారం ఉచితంగా కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

27. రెవెన్యూ శాఖ:
SPSR నెల్లూరు జిల్లా, కొండపురం మండలం, తురుపు యెట్టబల్లి గ్రామంలోని Sy.No.707లో 468.06 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్ RF లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి, ఉచితంగా కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

28. రెవెన్యూ శాఖ:
SPSR నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం, దేవరాజు-సురయపల్లి గ్రామంలోని Sy.No.317-1, 318-1, 319, 320-1 మొదలైన వాటిలో మొత్తం 27.91 ఎకరాల (అంటే Sy.No.317-1లో 8.13 ఎకరాలు, Sy.No.318-1లో 6.52 ఎకరాలు, Sy.No.319లో 7.64 ఎకరాలు మరియు Sy.No.320-1లో 5.62 ఎకరాలు) ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. మూతుకూర్ మండలంలోని ఎపూర్ RF లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి, ఉచితంగా కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది.

29. రెవెన్యూ శాఖ:
SPSR నెల్లూరు జిల్లా గుడినారవ గ్రామం, ఉదయగిరి మండలంలోని LPM నం.163 (పాత Sy.No.1-2)లో 87.97 ఎకరాల ప్రభుత్వ భూమిను అటవీ శాఖకు బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. ముత్తుకూరు మండలంలోని ఎపూర్ RF లో 1033 ఎకరాల అటవీ భూమిని డైవర్షన్ చేసి, ఉచితంగా కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ఈ భూమిని కేటాయించడం జరిగింది. 15, 20, 21, 23. సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం లీజులు...ఈ ప్రాజెక్టుల కోసం 36 నెలల నిర్మాణ కాలం మరియు 25 ఏళ్ల నిర్వహణ కాలం (మొత్తం 33 ఏళ్లు) కేటాయించారు. ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ప్రకారం ఈ లీజులను ఖరారు చేశారు. భూమి అప్పగించిన నాటి నుండి లీజు అద్దె అమలులోకి వస్తుంది. దీనివల్ల రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీరడమే కాకుండా, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

15. రెవెన్యూ శాఖ:
తాడిపత్రి మండలం తలారిచెరువు & అలూరులోని Sy. No.17,18 మొదలైన వాటిలో మొత్తం 2648.08 ఎకరాల (తలారిచెరువు విలేజ్‌లో 2191.57 ఎకరాలు & అలూరు విలేజ్‌లో 456.51 ఎకరాలు) ప్రభుత్వ భూమిను లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. తలారిచెరువు విలేజ్‌లో ఎకరాకు రూ.3,15,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.31,500/-, అలూరు విలేజ్‌లో మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,50,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.25,000/- చొప్పున లీజు రేటు నిర్ణయించడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

20. రెవెన్యూ శాఖ:
గాలివీడు మండలం తుముకుంటలోని Sy. No.977/1, 977/2 మొదలన వాటిలో మొత్తం 52.99 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. 100 MW అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం లీజు రేటు ఎకరాకు రూ.31,000/ సంవత్సరానికి చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండు సంవత్సరాలకోసారి 5% ఎస్కలేషన్‌తో 30 సంవత్సరాల కాలానికి AP ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 నిబంధనల ప్రకారం లీజు ఇవ్వడం జరుగుతుంది.

21. రెవెన్యూ శాఖ:
నంద్యాల జిల్లా గాడివేముల మండలం, గాని గ్రామంలోని ూఎ.చీశీ. 748A మొదలైన వాటిలో 542.27 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. వీణ & CEO, APSPCL కు కర్నూల్ అల్ట్రా మెగా సోలార్ పార్క్ (1000 MW) అభివృద్ధి కోసం లీజు మొత్తంపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. మార్కెట్ విలువ ఎకరాకు రూ.2,00,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.20,000/- చెల్లింపుపై (గాని గ్రామంలో 2015 సంవత్సరంలోనే అడ్వాన్స్ పజెషన్ ఇచ్చినందున) ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

23. రెవెన్యూ శాఖ:
గాలివీడు మండలంలోని తుముకుంట మరియు వేలిగల్లు గ్రామాలలో మొత్తం 1187.58 ఎకరాల (అంటే తుముకుంట గ్రామంలోని Sy.No.197, 200 మొదలైన వాటిలో 1100.03 ఎకరాలు మరియు వేలిగల్లు గ్రామంలోని Sy.No.432-2, 434-3 మొదలైన వాటిలో 87.55 ఎకరాలు) ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. 500 వీఔ అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం లీజు మొత్తంపై 10% చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. తుముకుంట గ్రామంలో మార్కెట్ విలువ ఎకరాకు రూ. 2,00,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.20,000/- మరియు వేలిగల్లు గ్రామంలో మార్కెట్ విలువ ఎకరాకు రూ. 2,50,000/- అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.25,000/- చొప్పున లీజు రేటు నిర్ణయించడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు 10% ఎస్కలేషన్‌తో 33 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

17, 24, 25. రామాయపట్నం పోర్ట్ ఇండస్ట్రియల్ హబ్....... పోర్ట్ చుట్టుపక్కల ఉన్న రావురు, చెవురు గ్రామాల్లో సుమారు 1831 ఎకరాల సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని గ్రామ పంచాయతీలు తీర్మానం ఇవ్వడానికి నిరాకరించినా, ప్రజలందరికీ మేలు చేసే పారిశ్రామికాభివృద్ధి కాబట్టి ప్రభుత్వం ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంది. ఇక్కడ పరిశ్రమలు రావడం వల్ల వెనుకబడిన ప్రాంతాల రూపురేఖలు మారుతాయి.

17. రెవెన్యూ శాఖ:
గూడ్లూరు మండలం రావురు గ్రామంలోని Sy.Nos.659-9, 660-4 మొదలైన వాటిలో 8.06 ఎకరాల ప్రభుత్వ భూమిని రామాయపట్నం పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్‌కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. మార్కెట్ విలువ రూ.15,00,000/- ఎకరాకు అంటే రూ.1,20,90,000/- (8.06 ఎకరాలకు) చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఈ భూమి కేటాయింపు జరుగుతుంది.

24. రెవెన్యూ శాఖ:
గూడ్లూరు మండలం రావురు గ్రామంలోని Sy.Nos. 39, 48-1 మొదలైన వాటిలో 70.61 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. రామాయపట్నం నాన్-మేజర్ పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువ ఎకరాకు రూ.15,00,000/- మరియు మొత్తం ఖర్చు అంటే 70.61 ఎకరాలకు రూ.10,59,15,000/- చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్‌కు ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది.

25. రెవెన్యూ శాఖ:
గూడ్లూరు మండలం చెవురు గ్రామంలోని Sy.Nos. 185, 198 మొదలైన వాటిలో 16.46 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. రామాయపట్నం పోర్ట్ దగ్గర ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు మార్కెట్ విలువ ఎకరాకు రూ.20,12,133/- మరియు మొత్తం ఖర్చు అంటే 16.46 ఎకరాలకు రూ.3,31,19,700/- చెల్లింపుపై సాధారణ షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్

(2వ పేజీ తరువాయి)

# క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు

(2వ పేజీ తరువాయి)

మారిటైమ్ బోర్డ్‌కు ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది.

18, 26. రిలయన్స్ బయో-గ్యాస్ ప్లాంట్లు.......

ఈ ప్లాంట్ల వల్ల పంట వ్యర్థాల నుండి గ్యాస్ తయారవుతుంది, ఇది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్.ఆర్.ఈ.డి.సి.ఏ.పి ఈ ప్రాజెక్టుకు మధ్యవర్తిగా ఉంటుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వారా ఈ భూములను సదరు సంస్థకు అప్పగించే ప్రక్రియ మొదలైంది.

18. రెవెన్యూ శాఖ:

ప్రకాశం జిల్లా వీసీ పల్లి మండలం పెద్దైర్లపాడులోని Sy.No.652లో 475.57 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. VC & వీణ, చీ=జుణజ్యూ కు M/s రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం లీజు ప్రాతిపదికన ఎకరాకు రూ. 15,000/- సంవత్సరానికి చొప్పున ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండేళ్లకోసారి 5% ఎస్కలేషన్‌తో గరిష్టంగా 30 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

26. రెవెన్యూ శాఖ:

ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం, యగెమడుగు గ్రామంలోని Sy. Nos.1/1, 1/6 మరియు 2లో 1069.15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. NREDCAP కు M/s రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం లీజు ప్రాతిపదికన ఎకరాకు రూ.15,000/- చొప్పున ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. రెండేళ్లకోసారి 5% ఎస్కలేషన్‌తో గరిష్టంగా 30 సంవత్సరాల వరకు లీజు కాలం ఉంటుంది.

19. రెవెన్యూ శాఖ:

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లి గ్రామంలోని Sy.Nos.496/2 మొదలైన వాటిలో 6.09 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కేంద్రీయ విద్యాలయ స్కూల్‌ను సివిల్ సెక్టర్‌లో ఏర్పాటు చేయడం కోసం ఉచితంగా సాధారణ షరతులకు లోబడి ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. స్థానిక పంచాయతీ కూడా దీనికి పూర్తి మద్దతుగా తీర్మానం ఇచ్చింది. ఈ పాఠశాల వల్ల స్థానిక పిల్లలకు కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలతో కూడిన విద్య ఉచితంగా అందుతుంది.

22. రెవెన్యూ శాఖ:

కర్నూల్ జిల్లా యెమ్మిగనూర్ మండలం, బనవాసి గ్రామంలోని Sy.Nos.343,344/2 మొదలైన వాటిలో 77.37 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. జి.ఓ.ఎంఎస్. నం. 106, రెవెన్యూ శాఖ, తేదీ: 16.03.2017 మరియు జి.ఓ.ఎంఎస్. నం. 571, రెవెన్యూ శాఖ, తేదీ: 14.09.2012 ప్రకారం ఉచితంగా మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కోసం APIICకి ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. ఖణాూ నుండి SDR & NOC సమర్పణకు లోబడి ఈ భూమి కేటాయింపు జరుగుతుంది. ఈ పార్కును Bellary-Raichur నేషనల్ హైవే (NH-167) కి ఆనుకుని ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్లగ్-అండ్-ప్లే పథకంతో దీనిని అనుసంధానించనున్నారు. ఈ భూమిలో ప్రస్తుతం యూకలిప్టస్ చెట్లు ఉన్నాయి, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఇక్కడ భారీ ఎత్తున ఉపాధి కల్పన జరగనుంది.

31. రెవెన్యూ శాఖ:

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం నందకోట గ్రామంలోని Sy.Nos.22-1లో 0.30 ఎకరాలు, Sy.Nos. 22- 3లో 2.60 ఎకరాలు, Sy.Nos.22-5లో 7.79 ఎకరాలు & Sy.Nos.22-6లో 1.90 ఎకరాలు, మొత్తం 12.59 ఎకరాల ప్రభుత్వ భూమిని బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. అమ్యూజ్‌మెంట్ థీమ్ పార్క్‌తో కూడిన ఫైవ్ స్టార్ రిసార్ట్ కమ్ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి కోసం విజయ వాడలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీకి కేటాయింపు యొక్క సాధారణ షరతులకు లోబడి ఈ భూమిని కేటాయించడం జరుగు తుంది. 'ఎకో-ఐల్' పేరుతో ఈ పర్యాటక ప్రాజెక్టును చేపడుతు న్నారు. నీటి వనరుల శాఖ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా తనిఖీ చేసి, ఎలాంటి వివాదాలు లేని 12.59 ఎకరాలను ఎంపిక చేశాయి. గిరిజన ప్రాంతాల్లో పర్యాటక రంగం పెరగడం వల్ల స్థానికులకు కొత్త అవకాశాలు వస్తాయి.

36. రెవెన్యూ శాఖ:

ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్. నం. 575, రెవెన్యూ శాఖ, తేదీ 08.12.2017 లోని పారా 3 లోని పాయింట్లు I మరియు IIIలో సవరణకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సవరణ ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ మండల ప్రధాన కార్యాలయంలో జాతీయ రాజకీయ పార్టీలు లేదా గుర్తింపు పొందిన రాష్ట్ర రాజకీయ పార్టీలకు, తమ సొంత భూమి లేదా భవనం లేని పక్షంలో, ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన 0.30 ఎకరాల బదులుగా గరిష్ఠంగా 0.50 ఎకరాల వరకు కేటాయించేందుకు అనుమతి ఇవ్వబడింది. ఈ కేటాయింపు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది, మరియు లీజు అద్దె 0.50 ఎకరాల భూమికి సంవత్సరానికి రూ.1,000/- గా నిర్ణయించబడింది.

37. రెవెన్యూ శాఖ:

విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం గ్రామీణ మండలం, యెండాడ గ్రామం సర్వే నంబర్ 14/5 లో గల Ac. 9.04 సెంట్ల ప్రభుత్వ భూమిని, విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పరిశోధన కేంద్రం స్థాపన కోసం, హైదరాబాద్‌లోని ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ హాస్పిటల్స్ చైర్మన్‌కు కేటాయించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ భూమి మొత్తం 43,753.6 చదరపు గజాలు, మార్కెట్ విలువ రూ.192,51,58,400/- చెల్లించబడుతుంది, అంటే చదరపు గజానికి రూ.44,000/- (సొలాటియం మినహాయించి) లేదా ఎకరానికి రూ.5.00 కోట్లు మరియు ఈ కేటాయింపు ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ షరతులకు లోబడి ఉంటుంది. ఏఐజీ సంస్థ 15 ఎకరాల స్థలం కోరినా, ప్రస్తుతం వివాదాలు లేని 9.04 ఎకరాలను ఎంపిక చేశారు. సదరు సంస్థ ఈ స్థలాన్ని తక్కువ ధరకు ఇవ్వమని కోరినా, మార్కెట్ రేటు (చదరపు గజానికి రూ. 44,000) ప్రకారమే చెల్లింపులు చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. దీనివల్ల ఉత్తరాంధ్రలో రీసెర్చ్ మరియు అకడమిక్ హబ్ ఏర్పాటు అవుతుంది.

జలవనరుల అభివృద్ధి.......

32. జలవనరుల అభివృద్ధి శాఖ:

ECRF డ్యామ్ గ్యాప్-I, గ్యాప్-II, బట్రెస్ డ్యామ్ మరియు మెయిన్ డ్యామ్ ప్యాకేజీకి సంబంధించిన ఇతర సంబంధిత పనుల నిర్మాణంలో ఉపయోగించబడే రాతి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందుబాటులో ఉన్న రాతి డంప్‌ల నుండి రాతిని వేరు చేయడం మరియు హిల్ నంబర్ 902 నుండి రాతి తవ్వకం ద్వారా లభించే రాతి పరిమాణానికి సంబంధించిన ఆర్థిక ప్రభావాన్ని ఆమోదించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రాజెక్ట్ టైమ్‌లైన్ మరియు బ్యాలెన్స్ పనుల సకాలంలో పూర్తికి కట్టుబడి ఉండేందుకు ఈ అదనపు పనిని ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ M/s. MEIL, హైదరాబాద్‌కు ూూ కాంట్రాక్ట్ 01/2019-20, తేదీ 08-11-2019 కింద రూ.247.12 కోట్లకు అప్పగించడం జరిగింది.

ECRF డ్యామ్ నిర్మాణానికి సుమారు 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. గతంలో తవ్విన రాళ్లలో సగానికి పైగా పనికిరావని నిపుణులు తేల్చారు. రాయి కొరత వల్ల డ్యామ్ ఆగిపోకూడదని, సమీపంలోని హిల్ నం. 902 ని సీఎం పర్యటనలో భాగంగా గుర్తించి తవ్వకాలకు ఆదేశించారు.

33. జలవనరుల అభివృద్ధి శాఖ:

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ యొక్క EPC సిస్టమ్‌లో లెఫ్ట్-సైడ్ కనెక్టివిటీస్ కోసం "PIPHW - ప్యాకేజ్ నం.66: దాదాపు 890 మీటర్ల పొడవు గల నావిగేషన్ టన్నెల్ నిర్మాణం, సాడిల్ డ్యామ్ 'KL', మరియు దాని నిర్మాణంతో సహా ఆఫ్-టేక్ రెగ్యులేటర్" పని విషయంలో రూ.4,49,00,484/- అదనపు ఆర్థిక పరిణా మాలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. సైట్-స్పెసిఫిక్ పరిస్థితుల కారణంగా పరిమాణాల పెరుగుదల కారణం గా ఈ అవసరత ఏర్పడింది. క్షేత్రస్థాయిలో భూమి లోపల పైపు లైన్లు చాలా లోతుగా ఉండటం మరియు కొండ వాటం వల్ల తవ్వకాలు 46 మీటర్ల నుండి 104 మీటర్ల వరకు పెరిగాయి. ఇలాంటి మార్పులు ముందే ఊహించడం సాధ్యం కాదని టెక్నికల్ కమిటీ ధృవీకరించింది. ఈ నిధులకు సంబంధించి కేంద్రం నుండి రీయింబర్స్‌మెంట్ కోరనున్నారు.

34. ఇంధన శాఖ: ప్రభుత్వం జి.ఓ. ఎంఎస్ నం. 01, ఇంధన శాఖ, తేదీ 07.01.2026లో జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ HUDCO నుండి రూ.900 కోట్ల ప్రత్యేక గడువు రుణం పొందేందుకు ప్రభుత్వ హామీని అందించింది. HUDCO విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ద్వారా ఈ రుణం పొందబడుతుంది. HUDCO రుణ వాయిదాల సకాలంలో చెల్లింపును నిర్ధారించేందుకు "లెటర్ ఆఫ్ కంఫర్ట్" జారీ చేయబడింది. ఈ రుణం ద్వారా లభించే నిధులను బొగ్గు కొనుగోలు, విద్యుత్ కొనుగోలు మరియు ఇతర అవసరమైన వ్యయాల కోసం, నిర్దిష్ట షరతులకు లోబడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థలకు ముందస్తు రుణంగా ఇవ్వడం జరుగుతుంది. వేసవిలో బొగ్గు కొరత రాకుండా ఉండాలంటే ముందస్తుగా నిధులు అవసరం. ఈ అప్పు ద్వారా ఏపీ జెన్కో మరియు ఇతర సంస్థలకు ఆర్థిక సాయం అందుతుంది. దీనికి ప్రతిగా విద్యుత్ సంస్థలు 2% గ్యారెంటీ కమిషన్ ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

35. ఇంధన శాఖ: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర మంత్రి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్ నం. 8 ఆఫ్ 2025 అంటే ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) ఆర్డినెన్స్, 2025 -స్థానంలోకి వస్తుంది. ఈ బిల్లుతో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ చట్టం, 1939లో అవసరమైన సవరణలు చేయడం లక్ష్యం. గతంలో ప్రభుత్వం వసూలు చేసిన సుంకంపై హైకోర్టులో వివాదం నడుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని కాపాడుకోవడానికి ఈ చట్ట సవరణ చాలా ముఖ్యం. దీనివల్ల పాత వసూళ్లకు చట్టబద్ధత రావడమే కాకుండా, భవిష్య త్తులో గందరగోళం ఉండదు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

# అమరావతి సచివాలయంలో వెలిగొండ ప్రాజెక్ట్ పురోగతిపై పవర్ పాయింట్





**అమరావతి, (రాజధాని వార్తలు):** వెలిగొండ ప్రాజెక్టు - జాతికి అంకితం - నిజాలు. వెలిగొండ ద్వారా 43.58 టీఎంసీల కృష్ణా జలాలను ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు తరలించడం. 30 మండలాలలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు 15.25 లక్షల జనాభాకు తాగునీరు. 1996లో చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. 06.03.2024న అసంపూర్తి పనులతో పోలీస్ పహారా మధ్య జగన్ జాతికి అంకితం చేశారు. ఇది ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను నిలువునా మోసం చేయడం. అసలు నిజాలు తెలుస్తాయనే ఉద్దేశంతో నిర్వాసితులను, రైతులను 144, 151 వంటి పోలీసు సెక్షన్లతో ఇంటికే పరిమితం చేసి జాతికి అంకితం అనే డ్రామా చేశారు. పూర్తి కాని టన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు. తేదీ 06.03.2024 నాటికి హెడ్ రెగ్యులేటర్‌లో 4300 క్యూ. మీ పని మిగిలి ఉంది. అత్యవసరమైన హాయిస్ట్ పనులు మొదలు పెట్టలేదు. అసంపూర్తి పనుల వలన నీరు వదిలితే కూలిపోయే పరిస్థితి. కూటమి ప్రభుత్వం 2200 క్యూ. మీ వింగ్స్, రిటర్న్ పనిచేయడం జరిగింది. మిగిలిన 2100 క్యూ. మీ పనులు శ్రీశైలం నీటిమట్టం తగ్గగానే జూన్ లోపల పూర్తి చేస్తాం. నీటిని నల్లమల్ల సాగర్‌కు చేరుస్తాము. పూర్తి కాని టన్నెల్ - 1 పనులు. టన్నెల్-1 లో ఇంకా 1,20,000 క్యూ. మీ మట్టి తీయాలి. ఈ మట్టి వలన 3,000 క్యూసెక్కుల టన్నెల్ పూర్తి సామర్థ్యం మేరకు నీటిని తీసుకోలేము. టన్నెల్-2 పనులను చేయడానికి అనుగుణంగా టన్నెల్-1 లో చేసిన 5 మార్గాలను తప్పనిసరిగా పూడ్చి వేయాలి. పూర్తి కాని టన్నెల్ - 2 బెంచింగ్ పనులు. 2024 నుండి 18 నెలల కాలంలో 4,563 మీటర్ల మేర బెంచింగ్ పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ పురోగతి కూటమి ప్రభుత్వం నిబద్ధతకు తార్కాణం. నేడు కొనసాగుతున్న బెంచింగ్ పనుల వేగం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం, జగన్ పాలనలో బెంచింగ్ పనుల మందగతి వారి ప్రభుత్వ నిర్వాకానికి ఉదాహరణ. పూర్తి కాని టన్నెల్ - 2 లైనింగ్ పనులు. తేదీ 06.03.2024 నాటికి టన్నెల్ -2 లో 6,940 మీటర్లు మేర ఉన్న లైనింగ్ పనులు పూర్తి చేయలేదు. ఈ లైనింగ్ పూర్తి కాకపోతే సొరంగ మార్గం కుప్పకూలే అవకాశం ఉన్నది. SLBC కి సంబంధించి గత సంవత్సరం నందు సొరంగ మార్గం కొంత భాగం కుప్ప కూలి 8 మంది చనిపోయిన ప్రమాదం దీనికి ఉదాహరణ. 2024 నుంచి నేటి (27-01-2026) వరకు (18 నెలలలో) 3708 మీటర్లు పనులు జరిగాయి. 6940 మీ లైనింగ్ పనులు పూర్తికాకుండానే ప్రాజెక్టు పూర్తైనట్లు జగన్ ప్రచారం మరో విడ్డూరం. పూర్తి కాని టిబిఎం తొలగింపు పనులు. టీబీఎం టన్నెల్-2 లో 11.847 కి.మీ వద్ద 10 మీ.ల వ్యాసంతో పూర్తి సొరంగాన్ని మూసివేస్తూ అడ్డంగా ఉంది. ఇది 175 మీటర్ల పొడవు ఉంటుంది. ఇది అడ్డంగా ఉండటం వలన 8,500 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న టన్నెల్ నుండి ఒక చుక్క నీరు కూడా ముందుకు పోయే అవకాశం లేదు. గత ప్రభుత్వ నిర్వాకం వలన 30.12.2023న గుత్తేదారులు రిట్ పిటిషన్ ద్వారా గౌరవ హైకోర్టు నుండి స్టే పొందారు. సమస్యను పరిష్కరించడానికి ఏ విధమైన ప్రయత్నం చేయకుండా, జాతికి అంకితం చేశారు. ఈ సమస్య పరిష్కారం కాకుండా నీరు తీసుకోలేము. పూర్తి కాని ఫీడర్ కాలువ పనులు. టన్నెల్స్ నుంచి వచ్చిన నీరు రిజర్వాయర్లో చేర్చడానికి అత్యవసరమైనది ఫీడర్ కెనాల్. ఈ ఫీడర్ కెనాల్ పరిస్థితి ఎలా ఉందంటే 100 క్యూసెక్కుల వర్షం నీటికే గండ్లు పడ్డాయి. భౌగోళిక పరిస్థితి మరియు నేల స్వభావాన్ని బట్టి లైనింగ్, సిసి వాల్ లేకుండా నీరు ముందుకి పోయే అవకాశం లేదు. 11,500 క్యూసెక్కుల నీటిని ఫీడర్ కెనాల్ ద్వారా రిజర్వాయర్లోకి మళ్లించుటకై కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో లైనింగ్ & సిసి వాల్స్ కొరకు పరిపాలన అనుమతి ఇచ్చారు. ఈ పనులు ఈ నెలలోనే ప్రారంభమవుతున్నాయి.

వెలిగొండ నందు ఒక పక్క శంకుస్థాపన, భూమి పూజ జరుగుతుంటే ఈ పనులు మొదలే పెట్టకుండా జాతికి అంకితం చేయడం అనేది ప్రజలను ఎంతగా మభ్యపెట్టడమో ఆలోచించండి. పూర్తి కాని కాలువ హెడ్ రెగ్యులేటర్ పనులు. గత ప్రభుత్వంలో జాతికి అంకితం చేసేనాటికి తీగలేరు, తూర్పు ప్రధాన కాలవ రెగ్యులేటర్ల పనులు పూర్తి కాలేదు. నల్లమల సాగర్‌లో నీరు నిల్వ చేయడానికైనా, విడుదల చేయడానికైనా, హెడ్ రెగ్యులేటర్లు అత్యవసరం. కూటమి ప్రభుత్వంలో తీగలేరు సివిల్ పనులు పూర్తయ్యాయి. గేట్లు తయారీ జరుగుతుంది. తూర్పు ప్రధాన రెగ్యులేటర్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ జూన్ 2026 కు పూర్తి అవుతాయి. పూర్తి కాని 9.60 కి. మీ డైవర్షన్ రోడ్డు పనులు. తేదీ 06.03.2024 నాటికి అత్యవసరమైన డైవర్షన్ రోడ్డు పనులు 85 శాతం మిగిలి ఉన్నాయి. రిజర్వాయర్‌లో నీటిని నింపినప్పుడు ఈ రోడ్డు 13 గ్రామాలకు రహదారిగా ఉంటుంది. ఇది పూర్తి కాకుండా నీరు నింపలేము. కూటమి ప్రభుత్వం లో డైవర్షన్ రోడ్ పనులు తిరిగి మొదలుపెట్టి మట్టి రోడ్ పూర్తి చేయడం జరిగింది. WBM పనులు మొదలైనాయి. కల్వర్టు పనులు పురోగతిలో ఉన్నాయి. నాడు జగన్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా దగా చేసాడు. 11 ముంపు గ్రామాల్లోని మిగిలిన 7,225 నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండా, జాతికి అంకితం చేయడం చూస్తే, ముంపు బాధితులను జగన్ ప్రభుత్వం ఎంత ఘోరంగా నిర్లక్ష్యం చేసిందో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ నిర్వాసితుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించటానికి గాను దాదాపు రూ. 886 కోట్లు అవసరం. 5 సం.ల జగన్ పాలనలో ఒక్క రూపాయి కూడా నిర్వాసితులకు చెల్లించలేదు. పూర్తి కాని R & R పనులు. వేములకోట మరియు దేవరాజుగట్టు పునరావాస కేంద్రముల పనులు 2014-19 లో చేసిన పనులు తప్ప, 2019-24 మధ్య పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు పురోగతిలో వున్నాయి. గత ప్రభుత్వం పలుమార్లు ప్రకటించిన తేదీకి పూర్తి కాని ప్రాజెక్ట్. తేదీ 20.02.2020 న ప్రాజెక్టును సందర్శించినప్పుడు, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు మొదటిగా ప్రకటించిన తేదీ 31.08.2020. రెండోసారి తేదీ 07.10.2021 న ఒంగోలు బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 31.08.2022. మూడోసారి తేదీ 24.08.2022 న చీమకుర్తి బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 30.09.2023. నాలుగోసారి తేదీ 12.04.2023 న మార్కాపురం బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 31.10.2023. ఇవన్నీ సాధ్యం కాకపోయేటప్పటికి ఎన్నికలకు ముందు 06.03.2024 న జాతికి అంకితం అంకితం అంటూ డ్రామా ఆడారు. అసంపూర్తిగా ఉన్న పనులతో మభ్యపెట్టి జాతికి అంకితం అంటే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలకు ద్రోహం చేయడమే. జాతికి అంకితం - బడ్జెట్ పై వై కా పా నాయకుల ద్వంద వైఖరి. నాడు వెలిగొండ పూర్తయినట్లుగా తేదీ 06.03.2024 న జగన్ జాతికి అంకితం చేశారు. నేడు వై కా పా మీూా లు వెలిగొండకు బడ్జెట్ కేటాయింపులు సరిపోవు, ఇంకా ఎక్కువ కేటాయించాలని అంటున్నారు. బడ్జెట్ కేటాయింపులు కోరడం ద్వారా పూర్తవ్వని ప్రాజెక్టును పూర్తయినట్లుగా జగన్ చెప్పి ప్రకాశం జిల్లా రైతులను, ప్రజలను మోసం, దగా చేశారని స్వయంగా వై కా పా ఎంఎల్ఏలు అంగీకరిస్తునారు. 2024 - 25 మరియు 2025 - 26లో రూ. 393.49 కోట్లు మరియు రూ. 309.13 కోట్లు కేటాయించటం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ 570.85 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. 2024-25 లో రూ 366.41 కోట్లు మరియు 2025-26 లో డిసెంబర్ వరకు రూ 204.44 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. ఫీడర్ కెనాల్ లైనింగ్ & వాల్స్‌కు రూ. 456 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది.

# స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగర నడిబొడ్డున ఉన్న స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులు పూర్తయి శుక్రవారం ఘనంగా పునఃప్రారంభమైంది. సుమారు రూ.16.90 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ స్టేడియాన్ని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్, నగర మేయర్ పిలా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ, విశాఖ నగరానికి ఒక పెద్ద స్థాయి ఇండోర్ స్టేడియం అందుబాటులోకి రావడం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు, ట్రోఫీల నిర్వహణకు అనువైన వేదికగా స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం సిద్ధమైందన్నారు. రూ.16.90 కోట్లతో ఆధునీకరణ చేపట్టి గతంతో పోలిస్తే మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పారు. క్రీడాకారులపై భారం పడకుండా స్టేడియం నిర్వహణ చేస్తామని స్పష్టం చేశారు. ఆధునీకరణలో భాగంగా స్టేడియంలో సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, నూతన సిట్టింగ్ ఏర్పాట్లు, ఆధునిక ఫైర్ ఫైటింగ్ పరికరాలు, 6 బ్యాడ్మింటన్ కోర్టులు, 1750 సీట్ల సామర్థ్యం, అలాగే పూర్తి స్థాయి సీసీ కెమెరా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ, క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఇండోర్ స్టేడియాన్ని నగరానికి అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఆరోగ్య వికాసానికి క్రీడలు అవసరమని, యువత క్రీడలవైపు ఆకర్షితులయ్యేలా ఈ స్టేడియం దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డిప్యూటీ మేయర్ డి. గోవింద్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## 'గీతా'వాక్యం...!

మరో రెండేళ్లలో భారతదేశం మూడవ ఆర్థిక శక్తిగా అవతరిస్తుందంటూ సుప్రసిద్ధ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్ డావోస్‌లో చేసిన వ్యాఖ్య మన నాయకులకు శ్రవణా నందకరంగా ఉంది కానీ, వాయు కాలుష్యంతో లక్షలాది మంది చనిపోవడం సరికాదని, దానిని నియంత్రించడం దేశం ప్రథమ లక్ష్యం కావాలన్న ఆమె హితవు మాత్రం రుచించడం లేదు. భారతదేశ ఎదుగుదలకు, దాని ఆర్థికవ్యవస్థకు అమెరికా అధ్యక్షుడు విధించే టారిఫ్‌లకంటే కాలుష్యం అతిపెద్ద సవాలని ఆమె తేల్చేశారు. వాయు కాలుష్యం పలు రకాలుగా దేశానికి కీడు చేస్తున్న దంటూ దాని ఆర్థిక, ప్రాణ నష్టాన్ని ఆమె ఇటీవల విశ్లేషించిన సంగతి తెలిసిందే. దేశంలో ఏటా సంభవించే మరణాల్లో దాదాపు ఐదోవంతు కాలుష్యం వల్లనేనని, విదేశీ పెట్టుబడులను ప్రభావితం చేసే స్థాయికి దేశంలో కాలుష్యం పెరిగి పోయిందని ఐఎంఎఫ్ మాజీ చీఫ్ ఎకనామిస్ట్ హెచ్చరిస్తున్నారు. కాలుష్యం వల్ల ఏటా పదిహేడు లక్షలమంది కన్నుమూస్తున్నారన్న ఆమె వ్యాఖ్యకు ఆధారాలు లేవని కొందరు దీర్ఘాలు తీస్తున్నప్పటికీ, ప్రపంచబ్యాంకు డేటాతో ఆమె చేసిన ఈ విశ్లేషణ ఒకందుకు మనకు మంచిదే. కాలుష్యాన్ని అతి ప్రమాదకరమైన, సత్వరమే ఎదుర్కోవాల్సిన అంశంగా భావించని పాలకులకు సరైన సమయంలో చేసిన హెచ్చరిక ఇది. గీతా గోపీనాథ్ వంటి ఆర్థికవేత్త నోట కాలుష్యం మాట వెలువడటానికి కారణం కూడా జీడీపీలు, పెట్టుబడులే అయినప్పటికీ మరక మంచిదే. ఢిల్లీలో కాలుష్యం నాలుగువందల స్థాయిని అందుకున్న సందర్భంలో అనేకమంది అనాది ఆవేదన డావోస్‌లో ఆమెనోట ప్రతిధ్వనించింది. లాన్సెట్ నివేదిక సహా అనేక అధ్యయనాలు భారతదేశం తీవ్ర కాలుష్యంతో సతమతమవుతోందని చెప్పడంతోపాటు, ఈ పదిహేడు లక్షల సంఖ్యను కూడా ప్రస్తావించాయి. వాయుకా లుష్యం కారణంగా ఆయుష్షు తీరకుండా సంభవించే మరణాల వల్ల దేశానికి కలిగే ఆర్థిక నష్టాన్ని 339 బిలియన్ డాలర్లుగా అవి లెక్కవేశాయి. గ్రీన్‌పీస్ వంటి సంస్థలు కూడా వివిధ రీతుల్లో నష్టాలను అంచనా కట్టాయి. గత పాతికేళ్లలో కాలుష్యాన్ని సగం నియంత్రించగలిగినా భారతదేశం మరో నాలుగున్నరశాతం అధిక జీడీపీని సాధించివుండేదని 2023లో ప్రపంచ బ్యాంకు ఒక ఆశ్చర్యకరమైన వ్యాఖ్య కూడా చేసింది. ముంబై మహానగరాన్ని కాలుష్యం నుంచి రక్షించాలంటున్న ఒక కేసులో మంగళవారం హైకోర్టులో గీతా గోపీనాథ్ వ్యాఖ్యల ప్రస్తావన వచ్చింది. కోర్టు ఎన్నిసార్లు చెప్పినా, నావీముంబై, బృహన్ ముంబై నగరపాలక సంస్థలు చర్యలు చేపట్టడం లేదంటూ అమికస్ క్యూరీగా ఉన్న డేరియస్ ఖంబాటా వాదిస్తూ, ఈ సం స్థల నిర్లక్ష్యం కారణంగా సంభవిస్తున్న ఆర్థిక, ప్రాణనష్టాన్ని లెక్కగట్టి తదనుగుణంగా అధికారులకు శిక్షలు విధించాలని ఓ ప్రతిపాదన చేశారు. చర్యలు చేపట్టని పక్షంలో జీతాల్లో కోత విధిస్తామంటూ కమిషనర్‌లకు ఇటీవలే హైకోర్టు హెచ్చరికలు సైతం చేసింది. అయినప్పటికీ, వారు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని, ప్రజల ప్రాణాలతో ముడివడిన ఈ అత్యంత ప్రధానమైన అంశంలో సైతం వ్యవస్థలు, వ్యక్తులు కదలాలంటే న్యాయస్థానం షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిందేనని అమికస్ క్యూరీ అభ్యర్థిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం నుంచి కాపాడేందుకు సుప్రీంకోర్టు ఇదే తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంవత్సరాలుగా పోరాడుతున్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగుల బెట్టడమే ఢిల్లీ కాలుష్యానికి కారణమని ఒకదశలో పాలకులు దబాయించారు కూడా. అయితే, వాహన కాలుష్యమే అతిప్రధానమైనదని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ తన నివేదికలో తేల్చిచెప్పిన నేపథ్యంలో, సత్వర చర్యలకు కోర్టు ఆదేశించింది. కాలుష్యానికి దోహద పడుతున్న వాహనాలను నియం త్రించడం, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికేట్ల జారీని కఠినతరం చేయడం, ప్రజారవాణాను మెరుగుపరచడం ఇత్యాదివి కమిషన్ ఇచ్చిన సలహాల్లో ఉన్నాయి. వీటిలో ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలతో పాటు, పౌరులు తమ బాధ్యతగా నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు కూడా కొన్ని ఉన్నాయి. ఢిల్లీని కాలుష్యం, పొగమంచూ కలగలిసి కుమ్మేసిన స్థితి సుదీర్ఘకాలంగా కొనసాగుతూ, కొద్దిపాటి జల్లుల వల్ల గణతంత్రదినోత్సవం నాడు మాత్రం పరిస్థితి కాస్తంత మెరుగుపడింది. విదేశీ అతిథుల ముందు పరువుపోనందుకు దేశ ప్రజలంతా సంతోషించారు. ఇప్పుడు మళ్ళీ ఏక్యూఐ ఆకాశానికి తాకుతూ పరిస్థితి పూర్వస్థితికి చేరిన నేపథ్యంలో, గీతాగోపీనాథ్ లెక్కలను తప్పుబట్టడం కంటే, ఆమె హితవుకు చెవొగ్గడం అవసరం.

# 29వ వార్డులో పలు సమస్యలు ఎమ్మెల్యే వంశీ దృష్టికి తీసుకు వెళ్లిన శ్రావణ్ కుమార్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 29వ వార్డు అంగటి దిబ్బ ఏరియాలో బి ఎల్ సి కార్పొరేషన్ లోన్లు మంజూరు కావడం లేదని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2,50,000 రూపాయలకు పొసెషన్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలని అంగటి దిబ్బ ఏరియా పట్టాలు లేని ఇళ్లు కానందున ఎమ్మార్వో పొసెషన్ సర్టిఫికెట్ ఇవ్వలేరని, కేవలం 29వ వార్డు మాత్రమే కాదు నియోజకవర్గం మొత్తం ఈ సమస్య ఉన్నదని కావున తక్షణమే ఆన్‌లైన్లో పొసెషన్ సర్టిఫికెట్ ఆప్షన్ తొలగించాలని తెలియజేయగా ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడి బిఎల్‌సి కార్పొరేషన్ లోన్లు మంజూరు అయ్యేలా చేస్తానని తెలియజేశారు. వెంకటేశ్వర నగర్, అంగటి దిబ్బ, ఊట గెడ్డ, ప్రకాశరావుపేట, చందక వీధి మొదలగు ప్రాంతాల్లో సి.సి డ్రెయిన్లు, సి.సి రోడ్లు త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని కోరడం జరిగింది. అంగటి దిబ్బ, కన్నయ్యపేట కమ్యూనిటీ హాలు మరియు అంగటి దిబ్బ సులాబ్ కాంప్లెక్స్ స్థానంలో యువకులు స్పోర్ట్స్ క్లబ్ కూడా జి.వి.యం.సి కమిషనర్‌తో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని కోరడం జరిగింది. 29వ వార్డులో కొన్ని సోలార్ దీపాలు వెలగడం లేదని 30 వరకు ఎలక్ట్రికల్ పోల్స్ వేయాలని కోరగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ విజన్ యూనిట్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రా మెడికల్ కాలేజ్ గ్రౌండ్ కూడా గతంలో స్థానికులకు అందుబాటులో ఉండేదని ఉదయం 6 నుండి 9 గంటల వరకు వాకర్స్‌కు అనుమతించాలని కోరగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వీలైనంత వేగంగా ఎంట్రీకి అనుమతించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

# జీవవైవిధ్య పరిరక్షణకు పర్యావరణ విద్య అవసరం




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవవైవిధ్య పరిరక్ష ణకు పర్యావరణ విద్య అవసరం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం మద్దిలపాలెంలోని శ్రీ భావన విద్యా నికేతన్, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థలలో, అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవాన్ని, అంతర్జాతీయ స్వచ్ఛ విద్యుత్తు దినోత్సవం కార్యక్రమాలను గ్రీన్ సోల్జర్స్‌తో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు దినోత్సవాలనూ ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో జనవరి 26న నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. వాతావరణ సంక్షోభాన్ని ప్రధానంగా వెలుగులోకి తీసుకువచ్చి, భద్రమైన, మరింత సహనశీలమైన, స్థిరమైన భవిష్యత్తును అందించే పరిష్కారాలపై దృష్టి సారించాలి అని కోరారు. ప్రజలు, భూమి, సమస్త జీవరాశి ప్రయోజనాల కోసం, స్వచ్ఛమైన, సమగ్రమైన పరివర్తన కోసం అవగాహన పెంచడానికి, కార్యాచరణను సమీకరించడానికి కృషి చేయాలని అన్నారు. క్లీన్ ఎనర్జీని స్వీకరించడం ద్వారా శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యా సంస్థలో హరిత సైనికులను (గ్రీన్ సోల్జర్స్) ఏర్పాటు చేయడం ద్వారా వారానికి ఒకరోజు రెండు గంటల పాటు పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు చేత కార్యక్రమాలు నిర్వహించాలని, నెలలో ఒక రోజు పర్యావరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భావన విద్యా నికేతన్‌లో నీలిమ, అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థలో సునీత, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడారు.

# కరప డిప్యూటీ ఎంపీడీవోకు ఉత్తమ సేవా పురస్కారం

**కరప, (రాజధాని వార్తలు):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరప డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, ప్రజాసేవలో కనబరిచిన ప్రతిభకు గాను జిల్లా స్థాయి ఎంపికలో ఆయనను ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సలాది వెంకట శ్రీనివాసరావు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కార్యదర్శులు, అధికారులు డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గంలోని ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటాను : ఎమ్మెల్యే వంశీ

**- వివిధ కార్యక్రమాల నిమిత్తం 40000/- రూపాయలను ఆర్థిక సహాయం - 30 వార్డు కుమ్మరివీధి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవానికి 20000 రూపాయలు విరాళం - 35 వార్డు కల్లుపాకలు ప్రాంతానికి చెందిన కంట్రెడ్డి శిరీషకి 10000 రూపాయల ఆరోగ్య పరిస్థితి నిమిత్తం - 35 వార్డు ప్రసాద్ గార్డెన్స్‌లో స్లాబ్ కూలీ ప్రమాదానికి గురైన ముద్దాడ లక్ష్మీ భాను కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందుంటానని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్క రిస్తానని, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నా మని అన్నారు. 30 వార్డులో జాతర నిమిత్తం, 35 వార్డులో మెరుగైన వైద్యం కోసం సహకారం అందజే శారు. 30 వార్డు, కుమ్మరివీధి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్స వానికి 20000 రూపాయలు విరాళం స్థానిక నేతలకు అందజేశారు.
అదేవిధంగా 35 వార్డు, కల్లుపాకలు ప్రాంతానికి చెందిన కంట్రెడ్డి శిరీషకి 10000 రూపాయల ఆరోగ్య పరిస్థితి నిమిత్తం ఆర్థిక సహాయం స్వయంగా అందజేశారు. అలాగే 35 వార్డు, ప్రసాద్ గార్డెన్స్‌లో స్లాబ్ కూలీ ప్రమాదానికి గురైన ముద్దాడ లక్ష్మీ భాను కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రియల్ నాటికి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ కనెక్షన్‌లు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్ విని యోగిస్తున్న ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు రానున్న ఏప్రిల్ నాటికి రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు, రిపెం డెడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం అమలు సర్క్యూట్ కండక్టర్ ఏర్పాటు అంశాల పురోగతిపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో సుమారు 24 వేల మంది 200 యూనిట్లలోపు యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తున్న ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారని వీరిలో రామచంద్రపురం డివిజన్లో సద్భావన ఇన్ఫ్రాటెక్ ద్వారా 6000 యూనిట్లకు గాను ఇప్పటి వరకు 2900 సర్వే పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా అమలాపురం డివిజన్లో రెండు గ్రూపులుగా 17,500 సోలార్ గ్రూప్ టాప్‌లు ఏర్పాటుకు సర్వే జరుగు తుందని ఒక్కొక్క గ్రూపులో 9000 మరియు 8500 సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. 200 లోపు విద్యుత్ వినియోగం కలిగిన ఎస్సీ ఎస్టీ వినియోగదారుల గృహాలపై సోలార్ రూఫ్ పలక లను ఏర్పాటు చేసినందుకుగాను నెలకు ఒక్కొక్క ఇంటికి 200 రూపాయలు అద్దెను కూడా ప్రభుత్వం చెల్లించనున్నదన్నారు. రివేఫండ్ డిస్ట్రి బ్యూషన్ సెక్టార్ పథకం కింద అధిక విద్యుత్తు లోడుఉన్న గ్రామాలలో రెండు విభాగాలుగా విభజించి ఒక లైను గృహ అవసరాల విద్యుత్ వినియోగానికి, మరో లైన్ వ్యవసాయ అవసరాలకు అదేవిధంగా 24 గంటలు లోవోల్టేజ్ లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఈ పనులు మార్చిలో పూర్తి చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు ఎక్కువ విస్తీర్ణంలో ఉండి నిత్యం కొమ్మలు కొబ్బరి ఆకులు పడి విద్యుత్ అంతరాయం సంభవిస్తున్న నేపథ్యంలో 88 కిలో మీటర్లు సర్క్యూట్ కండక్టర్ అండర్ గ్రౌండ్ విద్యుత్ వైర్లు వేయాలని నిధులు మంజూరయ్యాయని ఆమేరకు విద్యుత్ వైర్ల ఏర్పాటు.పనులు మార్చి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీ సీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ బి రాజేశ్వరి, ఈఈలు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు తయారీ పరిశ్రమ పనులను నిలుపుదల చేయాలంటూ ధర్నా




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో చెత్త నుంచి కరెంటును తయారు చేసే జిందాల్ పరిశ్రమ పనులను తక్షణమే అధికారులు నిలుపుదల చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం పిడిఎస్‌యు విజృంభణ సంఘాల ఆధ్వర్యంలో పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం రైతు కూలీ సంఘ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జిందాల్ కంపెనీ చెత్త నుండి కరెంటును తయారుచేసే పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారని, దానివల్ల సమీప ప్రాంతాల ప్రజలు అనారోగ్యాలు బారిన పడే అవకాశం ఉం దన్నారు. చుట్టుపక్కల ఐదు గ్రామాలకు ఈ పరిశ్రమ కారణంగా కాలుష్య ప్రమాదం పొంచి ఉందని, చిన్నపిల్లలకు హృద్రోగ సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉందన్నారు. అలాగే గ్రామానికి చుట్టు ప్రక్కల కళాశాలలు, యూనివర్సిటీ, ప్రైమరీ పాఠశాలలు, పలు విద్యాసంస్థలు ఉన్నాయని, దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యానికి, ప్రజల ప్రాణాలకి నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని ఆయన అన్నారు. అనపర్తి నియోజకవర్గంలో ఈ ఫ్యాక్టరీని అక్కడి ఎమ్మెల్యే, స్థానిక ప్రజలు అడ్డుకోవడంతో అక్కడ నిలుపుదల చేసి ఇక్కడికి పరిశ్రమను తరలించారని ఆయన అన్నారు.

**ప్రజా అభిప్రాయం తీసుకోవాలి :**

ఆనూరు గ్రామంలోనూ, చుట్టుపక్కల ఏర్పాటు చేయనున్న పరిశ్రమ ఇంప్లెన్స్ గ్రామాలలోనూ ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా పరిశ్రమకు సంబం ధించిన పనులు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. అధికారులు ప్రజాభిప్రాయాన్ని సేకరించడం ద్వారా ప్రజారోగ్యం ప్రజాభద్రత పై అధికారులు దృష్టి సారించి తక్షణం పరిశ్రమ పనులను నిలుపుదల చెయ్యాలని రైతు కూలీ, ప్రగతిశీల, పిడిఎస్ యూ సంఘాల తరపున నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వారు వినతి పత్రాన్ని అందజేశారు.

# 'హే భగవాన్' టీజర్.. ఆ సీక్రెట్ బిజినెస్ ఏంటీ?




టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తన కంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న హీరో సుహాస్. ప్రతి సినిమాలో ఏదో ఒక కొత్త పాయింట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చే ఈ యంగ్ నటుడు, ఇప్పుడు మరో హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. సుహాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హే భగవాన్' టీజర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. గోపి అచ్చర దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పక్కా కామెడీ ప్యాకేజీలా అనిపిస్తోంది. బన్నీ వాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. 'కలర్ ఫోటో', 'అంబాజీపేట మ్యారేజి బ్యాండ్' లాంటి సినిమాలతో మెప్పించిన సుహాస్, ఈసారి కంప్లీట్ ఫన్ రోల్‌లో కనిపిస్తున్నారు. శివాని నగరం హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో సీనియర్ నరేష్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఒక తండ్రి, కొడుకుల మధ్య సాగే వింతైన వ్యాపార గొడవలే ఈ సినిమా కథాంశంలా కనిపిస్తోంది. సినిమాలో సీనియర్ నరేష్ ఒక సీక్రెట్ బిజినెస్ చేస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటనేది ఎవరికీ తెలియదు, కానీ చాలా సక్సెస్‌ఫుల్‌గా సాగుతుంటుంది. చిన్నప్పటి నుండి సుహాస్ కళ్ళు ఆ వ్యాపారం మీదే ఉంటాయి. తండ్రి తర్వాత ఆ బిజినెస్‌ను తానే టేకాఫ్ చేయాలని సుహాస్ ఆశపడుతుంటాడు. అయితే ఆ బిజినెస్ ఏంటి? అది బయట ప్రపంచానికి తెలిస్తే వచ్చే ఇబ్బందులు ఏంటి? అనే విషయాన్ని చాలా ఫన్నీగా చూపించబోతున్నారు. ఫిబ్రవరి 20న ఈ సినిమా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. వెన్నెల కిషోర్, సుదర్శన్ లాంటి కమెడియన్స్ ఉండటంతో సినిమాలో నవ్వులకు కొదవ ఉండదని టీజర్ హింట్ ఇచ్చింది. వివేక్ సాగర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విజువల్స్‌కు తగ్గట్టుగా చాలా కూల్‌గా ఉంది. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సుహాస్ కామెడీ టైమింగ్, సీనియర్ నరేష్ అనుభవం తోడవ్వడంతో ఈ 'హే భగవాన్' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రభావం చూపేలా ఉంది.? సుహాస్ కెరీర్‌లో ఒక సాలిడ్ హిట్ వచ్చి చాలా కాలమైంది. అందుకే ఈ సినిమా విజయం ఆయనకు చాలా కీలకం.

టీజర్ లోని డైలాగ్స్, ఎమోషన్స్ చూస్తుంటే ఫ్యామిలీ ఆడియన్స్‌కు కూడా ఈ సినిమా బాగా కనెక్ట్ అయ్యేలా ఉంది. రీసెంట్‌గా సక్సెస్ ఫుల్ సినిమాలను ప్రెజెంట్ చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి చేతులు కలపడం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్. ప్రమోషన్స్ విషయంలో కూడా మేకర్స్ స్పీడ్ పెంచారు. 'హే భగవాన్' టీజర్‌తోనే ప్రేక్షకులకు ఒక మంచి వినోదాన్ని ప్రామిస్ చేసింది. ఫిబ్రవరి 20న ఆ సీక్రెట్ బిజినెస్ మిస్టరీ ఏంటో వెండితెరపై తేలిపోనుంది. మధ్యతరగతి కుర్రాడి గొడవలు, తండ్రితో గిల్లికజ్జాలు నేటి యువతకు బాగా నచ్చే ఎలిమెంట్స్. మరి సుహాస్ ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మేజిక్ చేస్తారో చూడాలి.

# తారక్ మొండి నిర్ణయం గ్రేట్ అనిపించేలా!



ఓ పాన్ ఇండియా స్టార్‌కి రెండవ సినిమా రూపంలో డివైడ్ టాక్ ఎదురైందంటే అదే దర్శకుడితో మరో సినిమా చేయడానికి ఎంత మాత్రం సాహసించడు. అందులోనూ ఫ్రాంచైజీలో కొనసాగే అవకాశం అసలే ఉండదు. మరో ఫ్లాప్ ఇస్తే పరిస్థితి ఏంటి? అన్న భయం..ఆందోళన వెంటాడుతుంది. ఎంత స్నేహితుడైనా..బాగా పరిచయస్తున్నడైనా? నిర్ణయం తీసుకునే ముందు మానసికంగా ఎంతో నలిగిపోవాల్సి ఉంటుంది. కథను, దర్శకుడిని ఎంతో బలంగా నమ్మితే తప్ప ఆ కాంబినేషన్ రిపీట్ అవ్వడం అన్నది జరగదు. తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్-కొరటాల శివ విషయంలో ఇదే సన్నివేశం కనిపిస్తోంది. ఇద్దరి కాంబినేషన్‌లో పాన్ ఇండియాలో రిలీజ్ అయిన 'దేవర' ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. రెండు భాగాలుగా మొదలైన ప్రాజెక్ట్ మొదటి భాగానికి డివైడ్ టాక్ రావడంతో? రెండవ భాగం ఉంటుందా? ఉండదా? అన్న దానిపై ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. ఉంటుందని తారక్.. కొరటాల ఎంత బలంగా చెప్పినా జనాలు నమ్మలేదు. కోరటాలకు ఊరటనివ్వడం కోసం తారక్ అలా మాట్లాడుతున్నాడు...తారక్ కోసం కొరటాల కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్నాడని ఇలా తోచిన కథనాలు నెట్టింట వైరల్ అయ్యాయి. డివైడ్ టాక్ వచ్చిన సినిమాకు పార్ట్ 2 చేసేంత అమాయకత్వంతో తారక్ ఉన్నాడా? అని ఎన్నో నోళ్లు విమర్శించాయి. దీంతో 'దేవర 2' ఉండదనుకున్నారంతా. కానీ ఆ చిత్ర నిర్మాత మాత్రం మే నుంచి 'దేవర 2' మొదలు పెడుతున్నట్లు అధికారికంగా వెల్లడించడంతో విమర్శకులకు మబ్బులు విడిపోయింది. ఎన్టీఆర్ – కొరటాల ఇంత కాలం చెప్పిందంతా వాస్తవమేనని ఇప్పుడైనా ధృవీకరించాల్సిందే. ఈ విషయంలో తారక్–కొరటాల చాలా మొండిగా ఉన్నారు. అంతకు మించి ఎంతో కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. అసలైన కథ పార్ట్ 2 లో ఉంటుందని నిర్మాత కూడా టోన్ పెంచి చెప్పే ప్రయత్నం చేసారు. ప్రత్యేకించి తారక్‌ను మెచ్చుకోవాలి. డివైడ్ టాక్ వచ్చిన కంటెంట్‌కి రెండవ భాగం ఇంత దూరం వచ్చిందంటే కారణం తారక్ బలంగా ఉండటమే. అతడు కథను, దర్శకుడిని బలంగా నమ్మడంతోనే ఇదంతా సాధ్యమవుతుంది. ఇండస్ట్రీలో ఎంతో మంది సక్సెస్ ఫుల్ దర్శకులున్నారు. కొరటాల కాకపోతే తారక్‌తో సినిమా తీయడానికి క్యూలో ఎంతో మంది ఉన్నారు. కానీ కొరటాలతో ముందుకెళ్తున్నాడంటే అతడిపై వ్యక్తిగత అభిమానమే కాదు. అంతకుమించి స్రిప్ట్ ను బలంగా నమ్మిన హీరో కాబట్టే సాధ్యమవుతుంది. మరో రెండు నెలల్లో తారక్ ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ నుంచి రిలీవ్ అవుతాడని తెలుస్తోంది. ఇప్పటికే ఆ సినిమా చిత్రీకరణ క్లైమాక్స్‌కు చేరుకుంది.

# సూపర్ హిట్ జోడీ.. సీక్వెల్ కాదు కానీ..?



ఒక సూపర్ హిట్ సినిమాలో నటించిన జోడీ అంటే ఆడియన్స్‌లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ఆ ఇద్దరు కలిసి మరోసారి నటిస్తే చూడాలని కోరుకుంటారు. ఈమధ్య కాలంలో అలా ఇద్దరి కలిసి నటించాలని ఆడియన్స్ బాగా కోరుకున్నది మాత్రం సీతారామం జంట అనే చెప్పొచ్చు. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్‌తో కలిసి హను రాఘవపూడి తెరకెక్కిన సీతారామం ప్రేక్షకుల మనసులు కదిలించేలా చేసింది. ముఖ్యంగా అప్పటివరకు బాలీవుడ్‌లో పెద్దగా గుర్తింపు తెచ్చుకోని మృణాల్ ఠాకూర్‌కి సీతారామం ఒక బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగుతో పాటు హిందీలో కూడా మృణాల్ ఠాకూర్ బిజీ అయ్యింది. దుల్కర్ సల్మాన్ తెలుగులో బిజీ.. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ఇద్దరి జోడీ ఆ సినిమాకు మరింత హైలెట్‌గా నిలిచింది. సీతారామం వచ్చి 4 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆ సినిమాలో సాంగ్స్, కొన్ని సీన్స్ ప్రేక్షకులను వెంటాడుతున్నాయి. ఐతే సూపర్ హిట్ కొట్టిన ఈ జంటతోనే మరో సినిమా చేయొచ్చు కదా అని ఆడియన్స్ నుంచి రిక్వెస్ట్ మెసేజ్‌లు వస్తున్నాయి. దుల్కర్ సల్మాన్ ఓ పక్క తెలుగులో బిజీ హీరో అయ్యాడు. ఇక్కడ వరుస సినిమాలతో దుల్కర్ సత్తా చాటుతున్నాడు. మృణాల్ ఠాకూర్ తెలుగు కెరీర్ కాస్త స్లోగా ఉన్నా హిందీలో వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తమిళ్‌లో కూడా ఒక మూవీ ఓకే చేసింది. ఇదిలా ఉంటే లేటెస్ట్‌గా సోషల్ మీడియాలో సీతారామం జంట అదే దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ కలిసి ఉన్న ఒక పోస్టర్ వైరల్ అయ్యింది. ఇద్దరు కలిసి ఏదో సినిమా చేస్తున్నారా అంటూ సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో డిస్కషన్ జరుగుతుంది. సల్మాన్, మృణాల్ సీతారామం 2.. రీసెంట్‌గా మృణాల్ ఠాకూర్ ఒక తెలుగు సినిమాకు సైన్ చేస్తున్నా అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈలోగా దుల్కర్‌తో కలిసి ఉన్న పోస్టర్ వైరల్ అయ్యింది. అది చూసిన ఆడియన్స్ మృణాల్ దుల్కర్‌తో మరో సినిమా చేస్తుందని కన్‌ఫర్మ్ అయ్యారు. ఐతే సీతారామం జంట ఆ సినిమా సీక్వెల్ చేస్తే చూడాలని ఆడియన్స్ కోరుతున్నారు. ఐతే దుల్కర్ సల్మాన్, మృణాల్ కలిసి ఇప్పుడప్పుడే సీతారామం 2 చేసే ఛాన్స్ లేదు. ఎందుకంటే ఆ డైరెక్టర్ హను ప్రభాస్‌తో ఫౌజీ సినిమా బిజీలో ఉన్నాడు. వైజయంతి మూవీస్ కూడా సీతారామం 2 గురించి అసలు కాల్ తీసుకోలేదు. సో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నారు కాబట్టి దుల్కర్, మృణాల్ చేసేది సీతారామం సీక్వెల్ అయితే కాదు. ఐతే ఇద్దరు కలిసి చేస్తున్న కొత్త సినిమా అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. మరి ఈ సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్ పెక్టేషన్స్ ఒక రేంజ్‌లో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన డీటైల్స్ ఎప్పుడు బయటకు వస్తాయన్నది చూడాలి.

# నాగబంధం కోసం రూ.100 కోట్లా?



టాలీవుడ్‌లో ప్రస్తుతం మైథలాజికల్ ట్రెండ్ నడుస్తోంది. పురాణాలు, దైవశక్తి, పురాతన ఆలయాల చుట్టూ అల్లిన కథలను చూడటానికి ఆడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. 'కార్తికేయ 2', 'హనుమాన్' లాంటి సినిమాల సక్సెస్ తర్వాత ఇప్పుడు అదే జోనర్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోంది. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ విజువల్ వండర్ పక్కా నిగూఢ రహస్యాల నేపథ్యంలో సాగబోతోంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్ మెయింటైన్ చేస్తూ భారీ కాన్వాస్ పై ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మైథలాజికల్ యాక్షన్ డ్రామాకు 'నాగబంధం: ద సీక్రెట్ ట్రెజర్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ ఇప్పటికే ఆడియన్స్‌లో క్యూరియాసిటీ పెంచేసింది. కేవలం పోస్టర్లతోనే కాకుండా, ఇందులో ఉండే మిస్టరీ ఎలిమెంట్స్ నేటి జనరేషన్ ఆడియన్స్ కు ఒక కొత్త థ్రిల్ ఇచ్చేలా ఉంటాయని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఇక ఈ సినిమాను ఏకంగా 100 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారట. తిరువనంతపురం అనంత పద్మనాభ స్వామి ఆలయంలోని నిగూఢ నిక్షేపాల నేపథ్యంలో ఈ కథ సాగుతుందని చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఆ నిధి వెనుక ఉన్న రహస్యాలు ఏంటి? నాగబంధం అనే పేరుకు కథకు ఉన్న లింక్ ఏంటి? అనే అంశాలను చాలా ఇంటెన్సిటీతో చూపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఒక ఎపిసోడ్ కోసం ఏకంగా 10 కోట్లు ఖర్చు చేసినట్లు కూడా ఇదివరకే హింట్ ఇచ్చారు. క్లైమాక్స్ కోసం వేసిన భారీ సెట్స్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయట. పురాతన విష్ణు దేవాలయాల చరిత్రను, ఆధునిక యాక్షన్‌కు జోడించి మేకర్స్ ఈ సినిమాను ప్లాన్ చేశారు. జగపతి బాబు, మురళీ శర్మ లాంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. మేకింగ్ వాల్యూస్‌లో ఎక్కడా తగ్గకుండా అభిషేక్ పిక్చర్స్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇక ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సమ్మర్ హాలిడేస్ ను క్యాష్ చేసుకునేలా ఈ భారీ బడ్జెట్ సినిమాను థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే.. అడ్వెంచరస్ థ్రిల్లర్‌ను ఇష్టపడే వారికి ఈ సినిమా ఒక క్యూరియసిటీని క్రియేట్ చేస్తోంది. నిధి వేట చుట్టూ సాగే సినిమాలకు ఎప్పుడూ ఉండే క్రేజ్ ఈ సినిమాకు కూడా ప్లస్ అయ్యేలా ఉంది. 'నాగబంధం' బాక్సాఫీస్ దగ్గర తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రెడీ అవుతోంది. భారీ బడ్జెట్‌కు తగ్గట్టుగా కంటెంట్‌లో కూడా దమ్ము ఉంటే మరో సెన్సేషనల్ హిట్ టాలీవుడ్ ఖాతాలో చేరడం ఖాయం. ఆ పద్మనాభ స్వామి ఆలయ రహస్యాలు వెండితెరపై ఎలా హైలెట్ అవుతాయో చూడాలి.

# బాలల భిక్షాటన నిర్మూలన అందరి బాధ్యత : సిడిపివోల శిక్షణలో పిడి లక్ష్మి పిలుపు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లాలో బాలల భిక్షాటన నిర్మూలన అం దరి భాద్యత అని, దానికి ప్రతి ఒక్కరు పూర్తి సహ కారాన్ని అందించాలని జిల్లా స్త్రీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పరిధిలోని అందరూ సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్ లతోపాటు సామర్లకోట పట్టణ పరిధిలోని మహిళా సంరక్షణ కార్యదర్శులకు సామర్లకోట ఐసిడిఎస్ కార్యాలయంలో బాలికా చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ జి ఉష అధ్యక్షతన జరిగిన శిక్షణలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారిణి లక్ష్మి, రిసోర్స్ పర్సన్ గా ఫ్రాన్సిస్ తంబి, క్రాప్ ఎన్ సి ఓ డైరెక్టర్, డిసిపిఓ వెంకట్, 1098 జిల్లా కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిధి పిడి సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సమస్యగా కాకినాడ జిల్లాలో భిక్షాటన చేస్తున్న బాలల సంఖ్య ఎక్కువగా ఉ న్నదని బాలల భిక్షాటన నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. బిక్షటన చేస్తున్న బాలలు రెండు రకాలుగా వున్నారని, మొదటిగా వారి సొంత పిల్లలతో భిక్షాటన చేయించడం లేదా చేయడం, రెండవది బయటి పిల్లలను తీసుకువచ్చే వారిచే బిక్షాటన చేయడం లేదా చేయించడం అన్నారు. కొన్ని సందర్భాలలో పిల్లలను ఎత్తుకొని భిక్షాటన చేస్తుండగా పిల్లలు ఏడవకుండా మత్తు పదార్థాలకు అలవాటు చేస్తు న్నారని, ఇటువంటి పిల్లలను ఎవరైనా గుర్తించిన ట్లయితే వెంటనే లోకల్ పోలీసు వారి ద్వారా హాస్పి టల్‌కి తీసుకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ సంఘాలు ప్రతినెల మొదటి శు క్రవారం, మూడో శుక్రవారం సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ గ్రామంలో బాలల సంబంధిత సమస్యలపైనా, నిస్సహాయ స్థితిలో ఉన్న బాలల కొరకు చర్చించాల న్నారు. అలాగే ఈ సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో బాలల పంచాయతీ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ ద్వారా ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని ఆమె తెలి యజేశారు. బాలల పరిరక్షణ, బాలల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిడి తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు ప్రధానంగా బాల్యవివాహాల నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, హక్కుల పరిరక్షణ చట్టం, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి రక్షణకు క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా ఎలా పని చేయాలని అంశాలపై శిక్షణ ఆర్థిలకు వివరించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో బాలికల సంరక్షణ కొరకు పూర్తిస్థాయిలో ఉపయో గించాలని పిడి లక్ష్మి పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం కార్యాలయంలో జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బందికి పిడి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల హాజరు శాతం, పోషకాహార పథకాల అమలు, ఎదురవుతున్న లోపాలు, ఇబ్బందులు తదితరాంశాలపై చర్చించి ఆమె పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, పెద్దాపురం సిడిపిఓలు జి ఉష, దుర్గాదేవి, శ్రీలత, సిడిపిఓ జ్యోతి, వై సిహెచ్ లక్ష్మి, పద్మావతి, పూర్ణిమ, పి వెంకటలక్ష్మి, ఐసిడియస్ సూపర్‌వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది, వన్ స్టాఫ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాదారుల పట్ల కనికరమెందుకో : సీపీఎం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** రూరల్ మండలంలోని అమ్మ చెరువు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వ్యక్తుల పట్ల రెవెన్యూ అధికారులకు కనికరమెందుకని తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రశ్నించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణితో కలిసి మంగళవారం స్థానిక శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా, సర్వే నెం. 9, 10, 11లో ఉన్న ఆరెకరాల ప్రభుత్వ భూమిని వెంకటగిరికి చెందిన బలసా రమేష్ అనే భూస్వామి ఆక్రమించి దర్జాగా పంటలు పండిస్తున్నాడని చెప్పారు. చెరువు భూమిని సైతం సదరు వ్యక్తి ఆక్రమించుకొన్నాడని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఐదు రోజుల కిందట రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు అతీగతీలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే కబ్జాదారు నుంచి రెవెన్యూ అధికారులకు ముడుపులు అందుతున్నాయన్న అనుమానాలున్నాయని ఆరోపించారు. ఇకనైనా రెవెన్యూ అధికా రులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకుంటే ప్రత్యక్ష భూ పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవ వేడుకలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవాన్ని నగరంలోని లోన్ స్టార్ చర్చి నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 60 సంవత్సరాలు పైబడి 25 సంవత్సరాలు అనుభవం ఉన్న సేవకులకు ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జీవికే రఘు మాట్లాడుతూ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం నుండి ఇంతవరకు సేవకులకు సంక్షేమ పరంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అసోసి యేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం హనూక్ మాట్లా డుతూ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 9 సంవత్సరాలుగా సేవకు లకు సంక్షేమం, దాడుల నియంత్రణ పరంగాను కొన్ని సంద ర్భాలలో ఆర్థిక పరంగాను ఎంతోగానో సేవకులకు సేవలు అంది స్తున్నామని నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఇకముందు కూడా నూతన కమిటీ సేవలందిం చాలని అన్నారు. పాస్టర్స్‌కు గౌరవవేతనం గతంలో 2వ లిస్టోని వారికి ఇంతవరకు గౌరవ వేతనం మంజూరు కాలేదని, వెంటనే ప్రభుత్వం వారికి కూడా నిధులు విడుదల చేసి క్రొత్తవారు కూడా అప్లై చేసుకొనే వెసులు బాటు కల్పించాలని కోరారు. అంతే కాకుండా క్రైస్తవులకు కమ్యూనిటీ హాలు నిర్మించే విషయంలో పక్షపాతం చూపిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జిల్లా, మండల స్థాయిలో క్రైస్తవ కమ్యూనిటీ హాలులు నిర్మించి క్రైస్తవుల సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఐఎస్ బెన్హర్ బాబు కమిటీని ప్రకటించారు, ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్ కమిటీ చేత ప్రమా ణం చేయించారు. జిల్లా అధ్యక్షులుగా కె ఎస్ రాజు, ప్రధాన కార్యదర్శిగా కిషోర్ కుమార్, కోశాదికారిగా సుధీర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్, ఉపాధ్యక్షులుగా సదాశివరావు, జాషువా, సెక్రటరీ ఎనోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గవాస్కర్, సహాయ కార్య దర్శులు శశి, సునీల్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, పాల్ జోసఫ్, సుధీర్. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ జయప్రకాష్, క్రైస్తవ నాయకులు ఎలీషా కుమార్, బర్నబాస్, క్రాంతి కుమార్, జోసెఫ్, దాసు, ప్రభుకుమార్, రాఘవ మోసెస్, సంపత్ తదితర పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్‌కు ఖ్యాతి ప్రతిష్టలు

## - ఫీనిక్స్ శాట్-2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కైవల్య రెడ్డి హాజరు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విద్యానగర్ 2026 జనవరి 27 విద్యానగర్‌లోని ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్‌లో జనవరి 26న ఘనంగా నిర్వహించిన ఫీనిక్స్ శాట్-2026 కార్యక్రమానికి ప్రముఖ అన లాగ్ ఆస్ట్రోనాట్, టైటాన్ స్పేస్ మిషన్-2029కు ఎంపికైన కైవల్య రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఫీనిక్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్, టెక్నాలజీ, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, డేటా సైన్స్, అగ్రికల్చర్ స్కిల్స్ తదితర అంశాలపై ప్రదర్శనను కైవల్య రెడ్డి సందర్శించి, విద్యార్థుల ప్రతిభను ప్రశం సించారు. చిన్న వయసులోనే వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథంతో ప్రాజెక్టులు రూపొందించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వ హించిన సమావేశంలో కైవల్య రెడ్డి మాట్లాడుతూ, లక్ష్య సాధనకు కష్టపడి పనిచేయడం, శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచు కోవడం అత్యంత అవసరమని సూచించారు. అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాలు, భవిష్యత్ సవాళ్లపై అవగాహన కల్పిస్తూ విద్యా ర్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం, సృజనాత్మకత మరింత పెరిగిందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంది.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జనసంద్రంతో యువగళం - ప్రజాగళం ర్యాలీ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జనంతో కిక్కిరిసిన రోడ్లు. పెద్ద ఎత్తున కదం తొక్కిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. వేలాది మందితో ఆర్టీసీ బస్టాండ్ నుండి సాగిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ యువగళం – ప్రజాగళం ర్యాలీ. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మందితో సాగిన ర్యాలీ. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు & శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ జెడ్. శివప్రసాద్, నగర ఇన్చార్జ్ మేయర్ పోలువైన రూప్ కుమార్ యాదవ్. యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికీ మూడు సంవత్సరాలయిన సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో యువగళం – ప్రజాగళం ర్యాలీనీ నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందుబాటులో లేకున్నా, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇంత పెద్ద ర్యాలీని చేపట్టడం చాలా గొప్ప విషయం. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ విద్యార్థులకు అత్యాధునిక విద్యా బోధన అందిం చేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నారా లోకేష్ యువగళం పాదయాత్ర భారతదేశ రాజకీయాలలో ఓ పెను సంచలనం. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో భారీ స్వాగతంతో ఊపందుకుంది. అదే ఉత్సాహంతో యువగళం పాదయాత్ర విజయనగరం ముగింపు వరకు సాగింది. టిడిపి నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకి ఒక గేమ్ చేంజర్. యువగళం పాదయాత్ర ఈ రాష్ట్ర రాజకీయా లని సమూలంగా మార్చింది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్రంలో 97 నియోజ కవర్గాలలో సాగింది అందులో 90 నియోజకవర్గాలలో కూటమి ఎమ్మెల్యేలు విజయం సాధించారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నీ తానై వ్యవహరించి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో యువగళం ప్రజాగళం ర్యాలీని పెద్ద ఎత్తున వేలాదిమందితో నిర్వహించడం అభినందనీయం.

ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వాములుగా చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్. నారా లోకేష్ యువగళం పాదయాత్రను గుర్తు చేస్తూ మళ్ళీ నెల్లూరు రూరల్‌లో యువగళం ప్రజాగళం ర్యాలీనీ నిర్వహించడం సంతోషకరం. రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ జెడ్. శివప్రసాద్‌పై కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్పొరేటర్లు, టిడిపి డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎన్ఎఫ్ ఆధ్వర్యంలో 5 రోజుల టి-ఐసీఆర్‌పీ నివాస శిక్షణ









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని పూజిత గ్రాండ్ నందు మంగళవారం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో 5 రోజుల టి-ఐసీఆర్‌పీ నివాస శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొత్తం 106 మంది శిక్షణార్థులకు ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర శిక్షణ అందించబడుతోంది. ఈ కార్యక్రమంలో డిపిఎం కే. కన్నయ్య, ప్రాంతీయ సాంకేతిక సమన్వయకర్త సీహెచ్. రవి చంద్ర ప్రసాద్, అలాగే స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ నుండి డా.కె.కీర్తి, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ పాల్గొని శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడా రు. వారు ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, రైతులను ప్రకృతి వ్యవసాయ విధానాల వైపు ఎలా ప్రోత్సహించి మార్పు తీసుకు రావాలి అనే అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. శిక్షణలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలు, క్షేత్రస్థాయి అమలు విధానాలు, రైతులతో సమన్వయం చేసి పని చేసే విధా నం వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన అందిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా టి-ఐసీఆర్‌పీలకు ఆదర్శంగా నిలిచే వ్యక్తుల అనుభవాలను కూడా పంచుకున్నారు. అందులో ఆదర్శ రైతు మల్లిఖార్జున తన ప్రకృతి వ్యవసాయ ప్రయాణాన్ని వివరించి శిక్షణార్థులకు ప్రేరణనిచ్చారు. అలాగే MBA, IT చదివి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తితో వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రైతు తన అనుభవాలను పంచుకున్నారు.

ఈ 5 రోజుల నివాస శిక్షణ కార్యక్రమం ద్వారా టి-ఐసీఆర్‌పీలు గ్రామస్థాయిలో రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిం చడంలో కీలక పాత్ర పోషిస్తారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెత్త సేకరణకు ప్లాస్టిక్ బుట్టల పంపిణీ



**డక్కిలి, (రాజధాని వార్తలు):** డక్కిలి మండలంలోని వీకేవై సముద్రం గ్రామపంచాయతీలోని 150 కుటుంబాలకు స్వచ్ఛభారత్ కార్యక్ర మంలో భాగంగా చెత్త సేకరణకు ప్రతి కుటుంబానికి రెండు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి పోలయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ పాల్గొ న్నారు. తడి చెత్త పొడి చెత్త ను వేరువేరుగా ఉంచాలని గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా ప్రతి ఇంటికి చెత్త సేకరణ సేకరించి గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలు సహకరించాలన్నారు.

# మెగా యోగ, ప్రకృతి వైద్య శిబిరం విజయవంతం



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పర్షద్ మరియు ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీ డా. పెరుగు శ్రీకాంత్ బాబు మరియు కొణిజేటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డా. ఏ.మాలతీ శ్యామల ఆధ్వర్యంలో ఆయుష్ మెడికల్ క్యాంపు నామ్ ప్రకృతి వైద్యము మరియు యోగ శిబిరం భద్రాచలం రిటైర్డ్ పెన్షనర్ ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వృద్దులు పెన్షనర్‌లు భారీఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. శ్రీ క్రిష్ణ సీనియర్ మెడికల్ ఆఫీసర్, డీపీఎం డా. మహేష్ గౌడ్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి డా.వెంకటేశ్వర్ రావు, డా.కనకలక్ష్మి భద్రాచలం మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్ స్టాఫ్, యోగ ఇంస్ట్రక్టర్లు మరియు జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు హెల్త్ క్యాంపు విజయవంతంగా నిర్వహించుటకు సహాకరించిన పెన్షనర్ ఆఫీస్ పెద్దలకు భద్రాద్రి ప్రజలకు ఏరియా పెద్దలకు, ఎలక్ట్రానిక్, మీడియా మిత్రులకు మా ధన్యవాదములు తెలిపారు. ఈ యొక్క శిబిరంలో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించారు. మొండి మరియు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూర్ హాస్పిటల్, హైద్రాబాద్ ఐ పీ మరియు ఒ పీ సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేసారు.

# విజన్ దిక్సూచిగా పనిచేస్తుంది : డి.పి.ఎం లక్ష్మనాయుడు




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** విజన్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని,మనం చేసే పనికి మార్గదర్శిగా నిలుస్తుందని డిపిఎం జె. లక్ష్మనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో విజన్ బిల్డింగ్ మూడవ మాడ్యూల్‌పై ఏపీఎం పి.నారాయణరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజన్ అనేది ప్రస్తుత, అలాగే భవిష్యత్ కార్యాచరణ లను ఎంపిక చేసుకోవడానికి స్పష్టమైన మార్గదర్శిగా పని చేస్తుందని అన్నారు. సమాఖ్యలను అభివృద్ధి చేయడానికి, భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించాడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. సమాఖ్యలు వాస్తవ స్థితి, కోరుకున్న స్థితి, ఊహ స్థితిలు తెలుసుకొని నాయకత్వాన్ని మేల్కొలపాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల సమన్వయంతో పని చేయాలని, సంస్థలు యొక్క బలం, బలహీనతలు తెలుసుకొని గమ్యాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గమ్యం చేరుకోవడానికి రాబోయే 5 సంవత్సరాలలో కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో సంస్థలు పని చేసి తద్వారా సంస్థలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం పి.నారాయణరావు, ఐబి ఎపియం వి.విశ్వేశ్వరరావు, శిక్షకులు అరుణ, శేషగిరిరావు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

## - రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం






**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో తప్పులు లేని రెవెన్యూ రికార్డులను రూపొందించడం ద్వారా, భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు నిర్వహించిన భూముల రీ సర్వే ప్రక్రియలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడం తోపాటు, తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం లక్ష్యాలుగా రెవెన్యూ డివిజన్ల వారీగా క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశాలను, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వేదికగా విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు మరియు గ్రామ సర్వేయర్లతో ఆయన కీలక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అత్యంత పారదర్శకంగా, తప్పులు లేని రెవెన్యూ రికార్డులను రూపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. రికార్డులను మనకు మనమే సరిదిద్దుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీనిని సద్వినియోగం చేసుకొని ఖచ్చితమైన వివరాలతో రివార్డులను రూపొందించాలని సూచించారు. రీ సర్వే పూర్తయిన భూములకు సంబంధించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, అర్హులైన రైతులందరికీ, ఖచ్చితమైన వివరాలతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే రీ సర్వే పూర్తి అయిన 423 గ్రామాల్లో సుమారు 2,03,000 పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వ్యక్తిగతంగా భూముల వివరాలను పరిశీలించి, సంబంధిత రైతులతో మాట్లాడి ఇకేవైసి చేయాలని, వివరాలు సరిపోయాయని తేలిన తరువాతే పట్టాదారు పాసుపుస్తకాలను ప్రింటింగ్ చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతినెలా 2వ తేదీ నుంచి 9వ తేది వరకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా నెలవారీగా లక్ష్యాలను కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ నెలకు సంబంధించి 12 గ్రామాల్లో 7993 ఖాతాలను పరిశీలించాల్సి ఉందన్నారు. మార్చి, ఏప్రిల్ నెలలకు 14 గ్రామాలు చొప్పున ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్‌లకు పదేపదే అదే వినతులు వస్తున్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ప్రజల నుంచి వచ్చే వినతులను సత్వరమే చట్టప్రకారం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో విఆర్వో, ఆర్ఎస్డిటి, గ్రామ సర్వేయర్, మండల సర్వేయర్ కలిసి సంయుక్తంగా సరైన వివరాలను నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా వివిధ అంశాలపై ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజలనుంచి అసంతృప్తి వ్యక్తం అవుతోందని, దీనిని తొలగించడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలలో కనీసం 50 శాతంలో తప్పులు ఉన్నాయని చెప్పారు. ముందుగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి, తప్పులు సరిదిద్ది, ఖచ్చితమైన పాస్ పుస్తకాలను రూపొందించాలని ఆదేశించారు. రికార్డుల క్రమబద్ధీకరణ ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా జేసి స్పష్టం చేశారు..ఇప్పటివరకు మూడు వారాలు రెవెన్యూ క్లినిక్‌లు నిర్వహించగా 400 అర్జీలు వచ్చాయని చెప్పారు. రెవెన్యూ క్లినిక్‌కి వచ్చే అర్జీలను వారం నుంచి పది రోజుల్లోగా పరిష్కరించాలని చెప్పారు.

రెవెన్యూ రికార్డుల్లో తప్పులు సరిదిద్దడం, రిసర్వేలో వివరాలను నమోదు చేయడంపై తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఇ. మురళి, ఆర్డీవో డి.కీర్తి, సర్వే శాఖ ఏడి విజయకుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, టిఓటీలు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా 'జిఏవి రమణ'



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న జి.ఏ.వి రమణ జిల్లా ఉత్తమ సర్కిల్ ఇనస్పెక్టర్‌గా అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విజయనగరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి చేతుల మీదుగా సి.ఐ రమణ ఈ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. గజపతినగరం సర్కిల్ పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డుకు సి.ఐ రమణను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# కన్నుల పండుగగా సాగిన సినిమానోత్సవం

**మక్కువ, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారి సినిమానోత్సవం మంగళవారం నాడు కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా అశేష భక్తుల నడుమ సాగింది. అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అలాగే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. క్యూ లైన్ అన్ని కిక్కిరిసి పోయాయి. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్ని శాఖలను సమన్వయం చేస్తూ సినిమానోత్సవాన్ని ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పక్క ప్రణాళికతో నిర్వహించారు. ఈ సంవత్సరం సినిమానోత్సవం గంటన్నర లేటుగా ప్రారంభమైంది. భక్తుల తాకిడి ఎక్కువ అవడంతో కొంతమేరకు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. సుమారు రెండున్నర లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల్లో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక, సినిమా పాటలకు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. విద్యార్థినిల కేరింతల నడుమ వార్షికోత్సవం వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థినిలు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలో ఉపాధ్యాయులు సబ్జెక్టులు వారీగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 2023 జనవరి 27న ప్రారంభించిన యువగళం పాదయాత్ర పూర్తయి 3 ఏళ్లు అయిన సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర తదితరులు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ మేరకు నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో కోవూరు తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రతో రాష్ట్రంలో ఒక చరిత్ర మొదలయిందన్నారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ నేటి యువతకు ఒక స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బత్తల హరికృష్ణ, కిషోర్ సింగ్, కోవూరు అధ్యక్షులు సాయి జశ్వంత్ రెడ్డి, సాయి తేజ, ఇతర యువత తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**చిట్టమూరు, (రాజధాని వార్తలు):** ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రామయ్య, ఎస్సై నాగరాజుని మంగళవారం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలకు సమస్యల పరిష్కారానికి తమ సహాయ సహకారాలు అందించాలని స్థానిక జనసేన నాయకులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్సై నాగరాజు, తాసిల్దార్ రామయ్య సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తప్పక కృషి చేస్తామని స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు నారాయణ, జిలకర భార్గవ్ సాయి, వేణు పాల్గొన్నారు.

# ఎన్. ఎస్.ఎఫ్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం నియామకం



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** నవ సమాజ ఫెడరేషన్ తిరుపతి జాతీయ కార్యాలయంలో ఎన్.ఎస్.ఎఫ్ జాతీయ వ్యవస్థా పక అధ్యక్షులు నీరుగట్టు నగేష్ అధ్యక్షతన తిరుపతి జిల్లాలోని అన్నీ మండల కమిటీల నియామక పత్రాలు, ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ మాట్లాడుతూ నవ సమాజ ఫెడరేషన్ 2011 ఫిబ్రవరి 25వ తేదీన తిరుపతిలో ఏర్పాటు చేసిన సంస్థ నాటి నుంచి సుదీర్ఘకాలంగా విద్య, వైద్యం,ఉపాధి లక్ష్యాలుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని, జాతీయస్థాయిలో గుర్తింపు పొంది పలు అవార్డులు కూడా తీసుకున్న సంస్థ ఎన్.ఎస్.ఎఫ్ అని కొనియాడారు. నియామక పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్క మండల అధ్యక్షులు, వారి కమిటీలకు భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. యువకులైన వారందరూ సమాజసేవ నిమిత్తం సామాజిక స్పృహ కలిగి, సమాజంలోని పేద, బడుగు, బలహీన, అట్టడుగు జాతుల అభ్యున్నతికి రోజువారి జీవితంలో కొంత సమయం కేటాయించాలని కోరుతూ కొత్తగా నియామకమైన మండల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి నియామక పత్రాలు, ఐడి కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో నవ సమాజ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, మెడికల్ విభాగ అధ్యక్షులు విజయభాస్కర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు మాయారి వెంకటేశులు, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు పెనుబాకు కామేశ్వరి, బి.ఎన్ కండ్రిగ మండల అధ్యక్షులు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి చందు, ట్రెజరీ కృష్ణమూర్తి, వరదయ్యపాలెం మండల అధ్యక్షులు మునీంద్ర బాబు, కోట మండలం అధ్యక్షులు కిరణ్ కుమార్, ఏర్పేడు మండలం ప్రధాన కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పోట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఘనంగా కరప పాఠశాల వార్షికోత్సవం





**కరప, (రాజధాని వార్తలు):** కరప నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవా రం ఘనంగా నిర్వహించారు. కల్చరల్ తండర్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వంద రోజుల ప్రణాళిక నివేదికను అందించగా ఉప విద్యాశాఖ అధికారి కే వి వి సత్యనారాయణ సం తృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు బహుమతిగా ఇవ్వాలని సత్యనారాయణ పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డీవో జటావల్ల భుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని వాటిని ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్కూల్‌కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఎంఈఓలు కె.బుల్లి కృష్ణవేణి, పత్తి సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా లక్ష్యాలను సాధించేందుకు పట్టుద లతో కష్టపడి చదవాలని, ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించగలరని తెలిపారు. పదో తరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లోపమే అఘాయిత్యాలకు కారణం




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలకు చట్టాలపై అవగాహన లోపమే ప్రధాన కారణమని మండల న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాది వల్లూరి సత్యవతి పేర్కొన్నారు. బాల్యవివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు దమ్మ కాలనీలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన రహిత్యం వల్ల మహిళలు చిన్న వయసు గల బాలికలకు వివాహాలు చేస్తున్నారని బాల్యవివాహాలు సాంఘిక దురాచారమే కాకుండా చట్ట వ్యతిరేక చర్యలని పేర్కొన్నారు. ఎవరైనా బాల్యవివాహాలకు పురి కొలిపితే వారు చట్టరీత్యా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ ముక్త భారత్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా బాల్య వివాహాలను అడ్డుకునేందుకు తగిన సమా చారాన్ని అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం మహిళలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. పురుషులు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. మద్యపానం జూదం వంటి వ్యసనాలకు బానిసలై కుటుంబాలను నాశనం చేసుకోకూడదని వివరించారు. ఎవరికైనా బాల్యవి వాహాలపై సమాచారం తెలిస్తే గ్రామ అధికారులకు సచివాలయ సిబ్బందికి లేదా పోలీసువారికి సమా చారం ఇచ్చి వాటిని నివారించేందుకు సహకరిం చాలని సూచించారు. ప్రజాచైతన్యంతోనే బాల్య వ్యవహాలను నివారించగలమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ మాసా చంద్రరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాశానికి పాఠశాలలు వేదికలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఉపాధ్యాయులు తల్లితండ్రులతో సమానమని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పాఠశాల గొప్ప వేదిక అని, విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపడం అభినందనీయమని సామర్లకోట మున్సిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ, మండల విద్యాశాఖాధికారులు నిమ్మకాయల లక్ష్మీ తులసి, పి పుల్లయ్యలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పిఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో హెడ్మాస్టర్ తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడుల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు అకడమిక్ ప్రతిభతో పాటు స్పోర్ట్స్, నృత్యాలు, అభినయాలతో తమ టాలెంట్‌ను ప్రదర్శించారు. వివిధ పోటీలో విజేతలకు బహుమతులు సర్టిఫికెట్స్ అతిధుల చేతుల మీదుగా అంద చేశారు. వార్డు కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, జనసేన పట్టణ అధ్యక్షుడు సరోజా వాసు, పట్టణ టిడిపి గౌరవ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, పూర్వ విద్యార్థి కబడ్డీ అసోసియేషన్ జిల్లా కోశాధికారి నిమ్మకాయల కిరణ్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ అక్కిన చక్రధర్‌లు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శనలను తిలకించి అభినందించారు. పి ఎం శ్రీ పాఠశాల లక్ష్యాలకు అనుగుణంగా వివిధ అంశాలలో తర్ఫీదునిచ్చి ప్రోత్సహిస్తున్న హెచ్ ఎం సాయి రామకృష్ణను స్టాఫ్‌ను ఎంఇఓ లక్ష్మీ తులసి, పుల్లయ్య, వాసులు కొనియాడారు. ఎంఇఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ తులసి, సరోజా వాసు, ఎన్ కిరణ్, బలుసు వాసు తదితరులు మాట్లాడుతూ తాము ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కే జి భవాని, బి ఆర్ ఎస్ శివకుమార్, ఎన్ హరనాథ్ పి నిర్మల, సైదున్నిసా బేగం, పి.డి పి సుధారాణి, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ సమక్షంలో ఆదర్శ వివాహం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట బలుసుల పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రేమజంటకు ఆదర్శ వివాహాన్ని నిర్వహించారు. సామర్లకోట బలి సిన పేటకు చెందిన ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన వడ్డి రమేష్, సామర్లకోట భీమవరం పేటకు చెందిన ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన శీలి నవదీపికలు ఒకరిని ఒకరు ఇష్టపడగా వారి వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో వారిరువురు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. వారు మేజర్లు కావడంతో స్థానిక సీఐఏ కృష్ణ భగవాన్ మండల తహసిల్దార్ కే చంద్రశేఖర రెడ్డి వద్ద హాజరు పరిచారు. అనంతరం వారి ఇరువురి అంగీకారంతో వారు వివాహానికి అనుమతినిచ్చారు. కాగా వారికి బలుసుల పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇరువురికి వివాహాన్ని జరిపించారు. అనంతరం సీఐ కృష్ణ భగవాన్, కౌన్సిలర్ హరిబాబులు నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి నూతన వధూవరులకు వివాహ కానుకగా రూ. 5 వేలు నగదు అందజేశారు. కాగా వడ్డీ రమేష్ కుటుంబంతో నాయకులు మాట్లాడి అతని ఇంటికి దంపతులను పంపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేతల శ్రీనివాసరావు, వాడపల్లి నాని, తాతబాబు, పట్టా సత్తిబాబు, సికోటి కాటరాజు, గుడాల నగేష్, గుడాల నాగేశ్వరరావు, గుడాల శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan